# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 సోమవారం10 మార్చి2025

DIGITAL EDITION


## భారత మార్కెట్లోకి
# రిలయన్స్ జియో డిజిటల్ కాయిన్

ప్రజా గొంతుక డెస్క్ ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇటీవల జియో డిజిటల్ కాయిన్‌ను విడుదల చేసింది.భారత మార్కెట్లోకి ప్రవేశించిన ఈ నాణెం వ్యాపార వర్గాలలో మరియు క్రిప్టోకరెన్సీ ఔత్సాహికులలో ఒక సంచలనాన్ని సృష్టించింది.రిలయన్స్ గ్రూప్ యొక్క టెక్నాలజీ విభాగం అయిన జియో ప్లాట్‌ఫారమ్స్, వెబ్3 మరియు బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని భారతదేశానికి తీసుకురావడానికి పాలిగాన్ ల్యాబ్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. జియో కాయిన్స్ అనేవి బ్లాక్‌చెయిన్ ఆధారిత రివార్డ్ టోకెన్లు. వినియోగదారులు తమ భారతీయ మొబైల్ ఫోన్ నంబర్‌ను ఉపయోగించి ఏదైనా మొబైల్ ఫోన్ లేదా వెబ్ యాప్ ద్వారా జియో కాయిన్‌లను కొనుగోలు చేయవచ్చు.మార్చి 7 నాటికి, 1 జియో కాయిన్ టోకెన్ విలువ రూ. 22.347053. ఈ డిజిటల్ కరెన్సీ మార్కెట్ విలువ రూ. 3,92,53,882. మొత్తం 19,08,130 టోకెన్లు చెలామణిలో ఉన్నాయి.మీరు జియోస్పియర్ వెబ్ బ్రౌజర్‌ని ఉపయోగించి లేదా జియో మార్ట్, జియో సినిమా మరియు మై జియో వంటి యాప్‌లను ఉపయోగించి మీ కంప్యూటర్, సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లో జియో కాయిన్‌ను కొనుగోలు చేయవచ్చు. దీని ద్వారా సెల్ ఫోన్లను రీఛార్జ్ చేసుకోవచ్చు, డిస్కౌంట్ ధరలకు వస్తువులను కొనుగోలు చేయవచ్చు.




# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వేగం పెంచాలి

ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో వేగం పెంచాలని, కలెక్టర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.అక్రమాలకు తావులేకుండా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని, రెండు, మూడ్రోజుల్లో ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం.నరేందర్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కలెక్టర్లకు సందేహాలుంటే నేరుగా తనను సంప్రదించాలని, పథకం అమల్లో మాత్రం కాలయాపన చేయకూడదన్నారు.






# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు..

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను టీడీపీ ప్రకటించింది. సీఎం చంద్రబాబు నాయుడు మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. కావలి గ్రీష్మ , బీటీ నాయుడు బీద రవిచంద్ర పేర్లను ప్రకటించారు.సోమవారం నామినేషన్ గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను రెడీ చేసుకుంటున్నారు.ఇదిలాఉండగా ఏపీలో ఎమ్మెల్యే కోటాలో మొత్తం ఐదు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఒక స్థానాన్ని జనసేనకు కేటాయించారు. అలాగే ఆ పార్టీ తరఫున కొణిదెల నాగబాబు సైతం నామినేషన్ వేశారు. ఇక మిగిలిన నాలుగు స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దించేందుకు టీడీపీ అధిష్ఠానం గత కొన్ని రోజులుగా కసరత్తులు చేసింది. ఈ నేపథ్యంలో బీజేపీకి కూడా ఒక స్థానం కేటాయించాలని ఆ పార్టీ పెద్దలు అడిగారు. దీంతో బీజేపీకి కూడా ఒక స్థానం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.అయితే బీజేపీకి ఒక సీటు ఇవ్వడం వల్ల సర్దుబాటు చేయలేకపోతున్నామని ఆశావహులకు టీడీపీ పెద్దలు సర్దిచెబుతున్నారు. 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఖాళీలు ఏర్పడుతాయని అప్పుడు అవకాశం ఇస్తామని హామీ ఇస్తున్నారు. దీంతో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి జవహర్, దువ్వారపు రామారావు, టీడీ జనార్ధన్కు టీడీపీ అధిష్ఠానం నుంచి ఫోన్లు వెళ్లినట్లు తెలుస్తోంది.

# చేనేత కార్మికుల రుణమాఫీ పథకానికి సర్కారు పచ్చజెండా

ప్రజా గొంతుక డెస్క్ చేనేత కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి సర్కారు గుడ్‌న్యూస్ చెప్పింది. రుణమాఫీ పథకానికి పచ్చజెండా ఊపుతూ రూ.33 కోట్ల రుణమాఫీకి ప్రాథమికంగా అనుమతులు జారీ చేసింది..లక్ష వరకు ఉన్న రుణాలు మాఫీ కానున్నాయి. 2017, ఏప్రిల్ 1 %-% 2024, మార్చి 31 మధ్య ఉన్న రుణాలు మాఫీ చేస్తారు. ఒక్కో చేనేత కార్మికుడికి దీని కింద రూ.లక్ష వరకు రుణమాఫీ జరుగుతుంది.మరోవైపు, తెలంగాణలో గత బీఆర్ఎస్ సర్కారు చేనేత కార్మికులకు 2017 వరకు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. జిల్లా సహకార బ్యాంకులతో పాటు జాతీయ బ్యాంకుల్లో దేని నుంచి తీసుకున్నప్పటికీ చేనేత కార్మికులకు అప్పట్లో రుణమాఫీ జరిగింది.




# ఇలాంటి స్కూల్స్ దేశంలో ఎక్కడా ఉండవు

ప్రజా గొంతుక డెస్క్ దేశ చరిత్రలోనే యంగ్ ఇండియా స్కూల్స్‌ను రూ.11,600 కోట్లతో మంజూరు చేస్తూ నిన్న జీవో జారీ చేశామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇలాంటి స్కూల్స్ ఈ దేశంలో ఎక్కడా లేవన్నారు.20-25 ఎకరాల్లో అన్ని వసతులతో టీచింగ్ స్టాఫ్స్ కి కూడా అక్కడే వసతి ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలు.. డిజిటల్ పాఠాలు ఉండేలా డిజైన్ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ లో చదివించలేని పిల్లలకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్ర విద్యారంగంలో ఇది విప్లవాత్మక నిర్ణయమని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ఇబ్బందులు ఉన్నా.. ప్రజల జీవన స్థితిగతులు మార్చడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.



# వాట్సాప్‌లో కొత్త ఫీచర్

ప్రజా గొంతుక డెస్క్ స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా యువత స్మార్ట్‌ఫోన్లలో ఎక్కువగా సోషల్ మీడియా యాప్‌లను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్ కూడా ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది.వ్యక్తిగత కమ్యూనికేషన్‌తో పాటు, అధికారిక పనులు, స్నేహితుల సమూహాలు, కుటుంబ సభ్యులతో కనెక్ట్ అయ్యేందుకు ఈ యాప్ బాగా ప్రాచుర్యం పొందింది. ఈ నేపథ్యంలో వాట్సాప్ గ్రూప్ చాట్‌ల కోసం ఓ కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ప్రొఫైల్ పిక్చర్ జనరేటర్‌ను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోంది.ఏఐ ప్రొఫైల్ పిక్చర్ జనరేటర్ యూజర్లకు టెక్స్ట్ ప్రాంప్ట్‌ల ద్వారా ఇమేజ్‌లను రూపొందించే అవకాశం కల్పిస్తుంది. అంటే, వినియోగదారులు తమ గ్రూప్‌కు సంబంధించి ప్రత్యేకమైన వివరణను అందించగలరు. దీని ఆధారంగా, ఏఐయాజమాన్యమైన ప్రొఫైల్ పిక్చర్‌ను రూపొందిస్తుంది.



# ఒకేరోజు 105 అభివృద్ధి కార్యక్రమాలు..

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి నారా లోకేష్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎక్స్ వేదిక గా అభినందించారు. కోటంరెడ్డి ఒకేరోజు 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించారని అందులో పేర్కొన్నారు.దేశ, రాష్ట్ర చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టం అన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందనడానికి ఇది ఉదాహరణ అని లోకేష్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. నెల్లూరు రూరల్‌లోని ప్రతి కాలనీలో రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి అంటే ఏంటో చూపించేందుకే రికార్డు స్థాయిలో పనులు చేపట్టినట్లు తెలిపారు. 60 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒకేసారి 105 పనులకు శంకుస్థాపనలు చేశారు.






# హలోపద్మశాలిచలోహైదరాబాద్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా: మార్చి:09



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా నుండి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ పద్మశాలి మహాసభకు బయలుదేరిన బస్సు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణా గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎర్రుపాలెం సంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికలు) పేరెంట్స్ కమిటీ చైర్మన్ పొట్టపింజర చిట్టిబాబు అధ్యక్షతన ఎర్రుపాలెం మండల కేంద్రము లో వున్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల నందు పెరెంట్స్ కమిటీ వారు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కుటుంబం పట్ల సమాజం పట్ల మహిళల యొక్క గొప్పతనాన్ని భాత్యతను కొనియాడారు. నేటి పోటీ ప్రపంచంలో పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో విజయం సాధిస్తూ ముందుకు సాగుతున్న మహిళలు అటు విద్యా ఉపాధి ఉద్యోగ రంగాలల్లోనే కాక అటు కూతురు గా అక్కగా చెల్లిగా భార్యగా తల్లిగా కోడలిగా అత్తగా ఆడపడుచు గా వదినగా ఇలా ఎన్నో బంధాలతో బంధుత్వాలకు భాద్యతగా నిలుస్తూ ఆయా కుటుంబాల అభివృద్ధికి అనునిత్యం పాటుపడే మహోన్నత మహిళా మణులు నిజంగా మణులు మాణిక్యాలే ప్రతి చిన్నారికి తల్లే మొదటి గురువు అంటారు అలాంటిది ఆ తల్లులు అనేక వ్యయ ప్రయాసల కోర్చి విద్యావంతులై ఉపాధ్యాయ వృత్తిని సాధించి మాపిల్లలకు గురువులుగా విద్యా బుద్దులు నేర్పించడం మాకెంతొ ఆనందంగా ఉందని తెలుపుతూ ప్రిన్సిపాల్స్ సీనియర్ వైస్ ప్రిన్సిపాల్స్ సిబ్బంది మరియు వాచ్మెన్లు అటెండర్లు మొత్తం 35 మందిని ఘనంగా షన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ చావా జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ ఎనోక్ పరమేశస్వరి జూనియర్ వైస్ ప్రిన్సిపాల్స్ మధుశ్రీ జమలారవు పేరెంట్స్ కమిటీ సభ్యులు సగ్గుర్తి ముత్యాల రావు మోహనరావు వేల్పుల రాజు ఇనపనూరి రవిబాబు నాగేశ్వర్ రావు అనిల్ కుమార్ ప్రభాకర్ బాబురావు మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

కంటి పరీక్షలకు తండోపతండాలుగా తరలివస్తున్న జనం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలో ఉచిత కంటి శిబిరం

నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయిస్తాం అవసరమైన ప్రతి మనిషికి కంటి ఆపరేషన్లు చేయిస్తాం/మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వస్తోంది.గ్రామాల నుండి కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి తండోపతండాలుగా తరలివస్తున్నారు ప్రజలు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.ఇప్పటికే మునుగోడు మండలం, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు వైద్య శిబిరాలు నిర్వహించగా ఈరోజు నాంపల్లి మండలం లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.. ఉచిత కంటి వైద్య శిబిరం పై గత వారం రోజులుగా నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయి నాయకులు ప్రచారం నిర్వహించడంతో అనుకున్న దానికంటే ఎక్కువగా కంటి వైద్య పరీక్ష లు నిర్వహించుకోవడానికి క్యూలైన్లలో బారులు తీరారు ప్రజలు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాలుపంచుకుంటున్న యూత్ కాంగ్రెస్ నాయకులకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు ధన్యవాదాలు తెలిపారు.

# అంబేద్కర్ ని అవమానించిన నిందితులను వెంటనే రిమాండు కి పంపాలి

తెలంగాణ ఉద్యమ కళాకారుడు నలువాల రాము
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



ఇటీవల జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన దుండగులను మూడు రోజుల నుండి రిమాండ్ చేయకపోవడం చాలా బాధాకరం అని దాడి చేసిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉద్యమ కళాకారుడు నలువాల రాము డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.....



# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చండూరు పట్టణంలో శ్రీ మార్కండేయ మరియు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి స్వాగతం పలికిన ఆలయ కమిటీ బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్కండేయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజ్ గోపాల్ రెడ్డి.

# ఘనంగా వాణి విద్యానికేతన్ 30 వ వార్షికోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం శ్రీ వాణీ విద్యానికేతన్ 30 వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని మండల విద్యాశాఖ అదికారి పరిటాల వెంకటరమణ అన్నారు.కళాశాల కరస్పాండెంట్ మైనేని పద్మజ అద్యక్షతన జరిగిన సభలో విద్యార్థులు,తల్లిదండ్రులను ఉద్దేసించి ఆయన ప్రసంగించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటుంన్న వేల ఒక మహిళ నిర్వహిస్తున్న వార్షికోత్సవ సభలో ముఖ్య అతిదిగా పాల్గొనడం సంతోషకరమని ఆయన అన్నారు.మహిళా దినోత్సవం రోజున 30 వ వార్షికోత్సవం నిర్వహించడం అబినందనీయమన్నారు.శ్రీ వాణి విద్యానికేతన్ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి.పాఠశాల యాజమాన్యం పేద విద్యార్థులకు ఎటువంటి రుసుములను తీసుకోకుండా విద్యనందించడం హర్షనీ యమన్నారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహిస్తుండటం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు.విశ్రాంత ప్రదానోపాద్యాయుడు బివిఎస్-ఎల్ నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలలో చదివిన విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాద్యాయులు అభినంద నీయులన్నారు.ఉపాద్యాయులు బోదిస్తున్న పాఠ్యాంశాలను అర్థం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకో వాలన్నారు. అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్ పెక్టర్ చింతలపూడి వరలక్ష్మి,ఎంఈవో.ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు సుర్వి నరసింహాగౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తాళ్లసింగారం గ్రామంలో 2 వార్డులో ఇటీవల మరణించిన బొంగు లలిత కుటుంబానికి ఆదివారంరోజున మాజీ సర్పంచ్ మరియు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ లలిత కుతుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని 100 కేజీల బియ్యం అందజేయడం జరిగింది.నరసింహ గౌడ్ సహకారాన్ని కొనియాడుతూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, బొంగు లక్ష్మయ్య సుక్క కృష్ణ సుర్వి మహేష్ గౌడ్ దొనకొండ చింటూ బొంగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పోసానిపేట గ్రామ రజక సదర్ సంఘము ఎన్నిక

రామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి.

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం.పోసానిపేట గ్రామం లో పోసానిపెట్ గ్రామంలో ఈరోజు రజకులందరూ కలిసి సదరుసంఘం ఏర్పాటు చేయడం జరిగింది సదర్ సంగం అధ్యక్షులుగా నరేందర్ మొలిగే ఉపాధ్యక్షులుగా శనిగారపు శ్రీనివాస్ మరియు పోచమ్మ కాడి శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా పాల కేంద్రం తిరుపతి కోశాధికారిగా తిరుపతి ని మరియు సలహాదారులుగా భాస్కర్ ఉదయ్. రమేష్. సాయిలు ఓంన్ని బాలయ్య. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది



# ఘనంగా పుట్టినరోజు వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలం ఆలపాడు గ్రామం ఎస్సీ కాలనీ నందు దాసరి ప్రభుదాస్ మేరీ దంపతుల కుమారుడు చిరంజీవి దాసరి బాలు పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి అన్నదాన కార్యక్రమం తో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర పాస్టర్ జాన్ ప్రియ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ప్రార్థన పూర్వకంగా నిర్వహించి. దాసరి బాలోకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుదాసు మిత్రుడు దొంతుపోయిన సురేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మందుపాతర పేలి గిరిజన యువతికి గాయాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సరిహద్దు రాష్ట్రమైన చత్తీస్గడ్ బీజాపూర్ జిల్లా రాంపురం గ్రామానికి చెందిన కుంజ పాండే అనే యువతి అడవిలోకి కట్టెల కోసం వెళ్ళిన మావోయిస్టులు అమర్చిన మందుపాతర ను తొక్కడంతో ఆ యువతి కాలుతోపాటు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన మహిళను జెట్టి మీద తీసుకొని వచ్చి108 సహాయంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



గిర్ని బావి కనిష్క పంక్షన్ హాల్ లో దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన దుగ్గొండి మండల కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మట్ట రమేష్ – రమాదేవి గార్ల కుమార్తె పర్ణిక – భరత్ కుమార్ గార్ల వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మదన్ కుమార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణం 21వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కొంకీస మదన్ కుమార్ గౌడ్ (బబ్బి) గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మదన్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మదన్ కుమార్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని మదన్ కుమార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మదర్ కుమార్ పిల్లలను దగ్గరికి తీసుకొని ఓదార్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# “లింగం ధన గ్రామంలో వీధి కుక్కల సమస్య.

ప్రజల భద్రతకు ముప్పు!” – వీధి కుక్కలు పిల్లలు, ప్రయాణికులను కరవడం వలన గ్రామంలో భయాందోళనలు. – సర్పంచ్ లేకపోవడం వలన పరిపాలనా నిర్లక్ష్యం. ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా

కేశంపేట మండలంలోని లింగం ధన గ్రామంలో వీధి కుక్కల సమస్య తీవ్రమైంది. వీధి కుక్కలు విహారం చేస్తూ, దారిలో పోయే వారిని, స్కూలు పిల్లలను కరవడం వలన గ్రామ ప్రజలు భయపడుతున్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.గ్రామ పరిపాలన అధికారులు ఉన్నప్పటికీ, సర్పంచ్ లేకపోవడం వలన గ్రామంలో ఈ సమస్యను పరిష్కరించేందుకు తగిన నాయకులు లేరు. ప్రజలు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని, వీధి కుక్కల నియంత్రణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను అభ్యర్థిస్తున్నారు.గ్రామ ప్రజలు పిల్లల భద్రత కోసం వీధి కుక్కల నియంత్రణ, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

# సారపాక లో నూతన పోలీస్ స్టేషన్ నిర్మించాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలో ఒక పోలీస్ స్టేషన్ ఉంది కానీ,స్టేషన్ యొక్క పరిధిలో అనేక గ్రామాలు ఉన్నాయి. అయితే ఒక ఫిర్యాదు మీద స్టేషన్ కి వెళ్లాలంటే బూర్గంపాడు మండలానికి లోపలికి ఉన్న స్టేషన్ కి దూర ప్రాంతాలలో ఏదైనా క్రైమ్ జరిగిన వారు వచ్చి ఫిర్యాదు ఇవ్వడానికైనా లేకపోతే, ఇలా సమస్య మీద 100 డయల్ చేస్తే వారు ఆ చివర నుంచి ఈ చివరకి వచ్చేసరికి అప్పటికే మొత్తం అయిపోతుంది. అలాగే మండల పరిధిలో అత్యధిక క్రైమ్ రేట్ గల ప్రాంతాలు స్టేషన్ కి దూరంగానే ఉన్నాయి.అవి సారపాక కు దగ్గరగా ఉన్న ప్రాంతాలు కావున బూర్గంపాడు స్టేషన్ నుంచి పెట్రోలింగ్ వాహనాలు ఎన్ని ఉన్నా వారు రోజు అంత కష్టం చేయలేరు కాబట్టి సారపాక ప్రాంతంలో ఒక నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి క్రైమ్ రేట్ తగ్గించగలరని,అలాగే పేపర్ బోర్డులో జరిగే వాటి మీద చర్యలు వేగవంతంగా తీసుకోవడానికి సారపాకలో పోలీస్ స్టేషన్ ఉండడం వలన నిరంతర గస్తీ ఉండటం వలన గాంధీనగర్ లాంటి ఏరియాలలో అసాంఘిక కార్యకలాపాలు మరియు యాంటీ సోషల్ యాక్టివిటీస్ జరగకుండా, ఆకతాయిలకు అడ్డుకట్టగా అలాగే, సారపాక జంక్షన్ వద్ద అనునిత్యం చెక్ పోస్ట్ ద్వారా గంజాయి తరలింపుకు పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చు.కావున సారపాకలో ఒక నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి క్రైమ్ రేట్ తగ్గించగలరని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నత అధికారి, తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి ,పోడుతూరి ప్రేమ్ సాయి,గుగులోతు బాబు. తదితరులు పాల్గొన్నారు.



# “గంప ప్రవీణ్ అంత్యక్రియలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరయ్యారు!”

– అమెరికాలో దుండగుల కాల్పులకు గురైన గంప ప్రవీణ్ అంత్యక్రియలు. – ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా గొంతుక /కేశంపేట

కేశంపేట్ మండల కేంద్రంలోని గంప రాఘవులు కుమారుడు గంప ప్రవీణ్ అమెరికాలో దుండగుల చేతిలో కాల్పులకు గురై మరణించిన సంగతి మన అందరికీ విధితమే. ఈరోజు గంప ప్రవీణ్ అంత్యక్రియలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు కేశంపేట్ మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కూడా హాజరయ్యారు. గంప ప్రవీణ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన పార్థివ దేహానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, “ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం. చిన్న వయసులోనే దుండగుల కాల్పుల్లో మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పాలని, భగవంతుడు వారికి అండగా నిలవాలని ప్రార్థిస్తున్నాము” అని అన్నారు. గంప ప్రవీణ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేయడం.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అంత్యక్రియలలో పాల్గొని, కుటుంబానికి ధైర్యం చెప్పడం. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరడం. ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని మేం కోరుతున్నాము. గంప ప్రవీణ్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం అందించాలని ప్రార్థిస్తున్నాము” అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

# పాపిరేడ్డిగూడలో లైబ్రరీ కోసం భూమిపూజలోపాల్గొన్న

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి – స్థానిక యువత విద్యార్థుల ప్రగతికి లైబ్రరీ ఏర్పాటు. – ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులకు స్వీట్లు పంపిణి ప్రజా గొంతుక /, రంగారెడ్డి జిల్లా బ్యూరో





కేశంపేట్ మండలం లోని పాపిరేడ్డిగూడ గ్రామంలో లైబ్రరీ నిర్మాణం కోసం భూమి పూజ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా, కేశంపేట్ మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లైబ్రరీ నిర్మాణం ద్వారా స్థానిక యువత మరియు విద్యార్థులకు జ్ఞానవర్ధక వనరులు అందించడం, వారి విద్యా ప్రగతికి తోడ్పడడం ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులకు సీట్లు పంపిణీ చేసి, వారి విద్యా అవసరాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, “లైబ్రరీలు జ్ఞానం యొక్క ఆలయాలు. ఇక్కడి యువత మరియు విద్యార్థులు ఈ లైబ్రరీ ద్వారా అధిక జ్ఞానాన్ని సంపాదించి, వారి భవిష్యత్తును ప్రకాశవంతం చేసుకోవచ్చు. ప్రజల శ్రేయస్సు కోసం మేం ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తాము” అని అన్నారు.లైబ్రరీ ద్వారా స్థానిక యువత విద్యార్థులకు జ్ఞానవర్ధక వనరులు అందుబాటులోకి వస్తాయి. విద్యార్థులకు సీట్లు పంపిణీ చేయడం ద్వారా వారి విద్యా అవసరాలను తీర్చడం. ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు ఇతర నాయకులు కృషి అభినందనీయం.“లైబ్రరీ నిర్మాణం ద్వారా స్థానిక యువత మరియు విద్యార్థులకు మంచి అవకాశాలు కల్పించాలని మేం కృషి చేస్తున్నాము. ప్రజల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయి” అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

# భట్టి అంటే అభివృద్ధి అభివృద్ధి అంటే భట్టి

మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం ఆత్కూరు గ్రామానికి ఎంతోకాలంగా గ్రామ ప్రజలు వ్యవసాయ రైతులు, మరియు పిల్లి గుట్ట మీద ఉన్న వెంకటస్వామి దేవాలయంకు వెళ్లే భక్తులు ఎదురుచూస్తున్న పిల్లిగుట్టకు వెళ్లే బిటి రోడ్డు నిర్మాణంకు .3 కోట్ల 30. లక్షల రూపాయలను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కి మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మరియు గ్రామ కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు ఆత్కూరు గ్రామం ఏర్పడినప్పటినుంచి ఇప్పటివరకు ఎంతోకాలంగా ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి ఎంతోమంది ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ ఎవరు నిధులు మంజూరు చేయలేకపోయినారు అలాంటి ప్రజల చిరకాల కోరికను" భట్టి విక్రమార్క బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులుమంజూరు చేసినందుకు ఆత్కూరు గ్రామ ప్రజలు వారికి రుణపడి ఉంటారని మండల కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ఈ బీటీ రోడ్డుకు శంకుస్థాపన శిలాఫలకం కట్టుటకు స్థల పరిశీలన చేసినారు. ఈ బీటి రోడ్డుకు త్వరలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టివిక్రమార్క శంకుస్థాపన చేయనున్నారు ఈ శంకుస్థాపన దిమ్మె స్థలం పరిశీలన చేసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లె పోగు సత్యనందం ఏఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర్ రెడ్డి. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మీనుగు చైతన్య గ్రామస్తులు బైరావబొట్ల వెంకట రామ నరసయ్య బిక్కీ శ్రీను మీనుగు వెంకటయ్య బిక్కి రవి భోగ్యం కృష్ణ షేక్ ప్రసండ్ మల్ల లక్ష్మారావు అంకె రవి కంభంపాటి ఏసు పాదం గుజ్జుల వెంకటేశ్వర్లు మీకు స్వామి మొగిలి భద్రం తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన కోసం ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మధిర మండలం వంగవీడు కృష్ణాపురం గ్రామాలకు బీటీ రోడ్లను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి గౌరవ మల్లు భట్టి విక్రమార్క కృషితో ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా వంగవీడు గ్రామానికి 4.40 కోట్లు మరియు కృష్ణాపురం గ్రామానికి 2. 20 కోట్లను మంజూరు చేయగా అట్టి పనుల శంకుస్థాపన కోసం ఏర్పాట్లను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ వేల్పుల చెంచయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు వంగవీడు గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల కృష్ణారెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి సంపసాల రామకృష్ణ కృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్రావు చెరుకూరి సురేష్ నాగిరెడ్డి నాయక్ పాచ్చా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# టయోటా నుండి హిలక్స్ బ్లాక్ ఎడిషన్ మోడల్ వాహనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



టయోటా నుంచి హిలక్స్ బ్లాక్ ఎడిషన్ మోడల్ వాహనం మార్కెట్లోకి వచ్చేసింది. 7ఎయిర్‌బ్యాగ్‌లతో సహా దీనిలో అనేక ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. ఆ వివరాలేంటో చూద్దాం.టయోటా నుంచి సరికొత్త హిలక్స్ బ్లాక్ ఎడిషన్ మోడల్ వాహనం శుక్రవారం మార్కెట్లోకి వచ్చింది. ఈ క్రమంలో కిర్లోస్కర్ మోటార్ ( టీకేఎం) శుక్రవారం భారతదేశంలో కొత్త హిలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను ప్రవేశపెట్టింది. ఇది యుటిలిటీ వాహనం కాగా, కఠినమైన భూభాగాలతోపాటు ఆఫ్ రోడింగ్, అడ్వెంచర్ డ్రైవ్‌లతోపాటు రోజువారీ వినియోగానికి అనుకూలంగా ఉంటుంది. హిలక్స్ బ్లాక్ ఎడిషన్ 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ (500%చీఎ% టార్క్) తో జతచేయబడిన 2.8%వా% నాలుగు సిలిండర్ల టర్బో డీజిల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది.దీని 4%శ%4 డ్రైవ్ ట్రెయిన్ సజావుగా ఆఫ్ రోడ్ అనుభవాన్ని అందిస్తుంది. ఇది పనితీరు, శక్తి, అధునాతనత పరిపూర్ణ కలయికగా ఉండగా, హిలక్స్ బ్లాక్ ఎడిషన్ ధర ప్రస్తుతం రూ. 37,90,000గా ఉంది. టయోటా హిలక్స్ బ్లాక్ ఎడిషన్ కోసం బుకింగ్‌లు ఇప్పుడు భారతదేశంలోని అన్ని టయోటా డీలర్‌షిప్‌లలో ప్రారంభమయ్యాయి. డెలివరీలు మార్చి 2025 నుంచి ప్రారంభం కానున్నాయి. టయోటా వర్చువల్ షోరూమ్ ద్వారా కస్టమర్లు హిలక్స్ బ్లాక్ ఎడిషన్ గురించి తెలుసుకోవచ్చు. ఈ వాహనం ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ సహా 360 డిగ్రీల డిజిటల్ అనుభవాన్ని అందిస్తుంది.హిలక్స్ బ్లాక్ ఎడిషన్ పూర్తిగా నలుపు రంగుతో వస్తుంది. ఇది బ్లాక్ ఫ్రంట్ రేడియేటర్ గ్రిల్, మస్క్యులర్ బోనెట్ లైన్, కస్టమైజ్డ్ హబ్ క్యాప్స్‌తో 18 అంగుళాల బ్లాక్ అల్లాయ్ వీల్స్‌ను కలిగి ఉంది. బ్లాక్ కవర్లు, డోర్ హ్యాండిల్స్, ఫెండర్ గార్నిష్, ఫ్యూయల్ లిడ్ గార్నిష్ వంటి అదనపు స్టైలింగ్ అంశాలు దీనికి దీని ముందు బంపర్ అండర్ రన్ ఫీచర్‌ను కలిగి ఉంది. ఇది దీనికి స్పోర్టీ టచ్ ఇస్తుంది. దీంతోపాటు స్వెప్ట్ బ్యాక్ హెడ్‌లైట్లు, ఎల్ఈడి రియర్ కాంబినేషన్ ల్యాంప్‌లు లైటింగ్ సిగ్నేచర్‌ను నిర్ధారిస్తాయి.హిలక్స్ బ్లాక్ ఎడిషన్ ప్రత్యేక భద్రతా లక్షణాలను కలిగి ఉంది. మెరుగైన నిర్వహణ, నియంత్రణ కోసం ఇందులో7 ఎయిర్‌బ్యాగులు, వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్ , ట్రాక్షన్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్, ఆటోమేటిక్ లిమిటెడ్ స్లిప్ డిఫరెన్షియల్ ఉన్నాయి. అలాగే హిల్ అసిస్ట్ కంట్రోల్,డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్ వంటి ప్రత్యేక భద్రత ఫీచర్లు కూడా ఉన్నాయి.



# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ మార్చి 9 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండలంలోని.రెడ్లపాక గ్రామానికి చెందిన జువ్వగాని శ్రీను గౌడ్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. శ్రీను.వలిగొండ హైస్కూల్ లో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యాభ్యాసం చేశాడు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీను వ్యవసాయం చేసేవాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లల చదువు కోసం వలిగొండ హైస్కూల్ టెన్త్ బ్యాచ్ 1999 – 2000 కి చెందిన మిత్రులందరూ కలిసి మొత్తం రూ. 61000 జమ చేశారు. ఆదివారం రోజు కొంతమంది మిత్రులు రెడ్లరేపాక గ్రామంలోని వారి కుటుంబానికి పరామర్శించారు. వారి కుటుంబానికి మేమున్నాం అనే భరోసా కల్పించారు. మిత్రులందరూ కలిసి జమచేసిన మొత్తం రూ. 61000 వేలు వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ హైస్కూల్ మిత్రులు మిత్రులు సయ్యద్ సలీమ్ పాష, ఏడవెల్లి అనిల్, పోతుగంటి శేఖర్, కాసుల సంజీవ, రాస శ్రీశైలం, దండ శ్రీను, చిర్ర చంద్రి, దేశపాక అశోక్, వడ్డేపల్లి విజయ్, కొల్లోజు శ్రీనివాస్, గోపగోని వెంకటెశ్, పాల్వంచ గణేష్, సిరికొండ శ్రీను, దేశపాక సుదర్శన్, దంతూరి విజయ్, దంతూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి మోటార్స్ ను ప్రారంభించిన పసునూరి యుగంధర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 9, కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి పట్టణంలో సాగర్ రోడ్డులోని ధోనియాల ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ వి మోటార్స్ షోరూంను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందిందన్నారు. యువత వ్యాపారంపై దృష్టి మళ్లించి స్థిరపడాలని సూచించారు. పట్టణంలో బజాజ్ షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు .కొండమల్లేపల్లి మండల పరిధిలో ఎక్కువగా మారుమూల గ్రామాలు ఉన్నాయని వాహనాల కొనుగోలుకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కొండమల్లేపల్లిలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊటుకూరు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్య నాయక్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, నేలటి వెంకటేశ్వర్లు, ముచ్చర్ల వెంకన్న, ముచ్చర్ల యాదయ్య, ముచ్చర్ల కర్ణాకర్, జూలూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# యువత వ్యాపారంలో రాణించాలి వస్కుల శ్రీనయ్య

ప్రజా గొంతుక న్యూస్ మార్చు 9, కొండమల్లేపల్లి.

యువత వ్యాపారంలో రాణించాలని ఖమ్మం జిల్లా అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి వస్కుల శ్రీనయ్య అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని హైదరాబాదు రోడ్డులో కొత్తబావి స్టేజ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మన ఊరి హొటల్ ను పసునూరి యుగేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రాకులాడకుండా తన సొంత కాళ్లపై వ్యాపారంలో రాణించాలన్నారు. తనదైన శైలిలో లాభాలు గణించి పదిమందికి దారి చూపేలా ఎదగాలన్నారు. హొటలకు వచ్చిన కస్టమర్లకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసునూరి యుగంధర్ రెడ్డి ,మారం నారాయణరెడ్డి, మాడుగుల యాదగిరి, కొడిదాల వెంకటయ్య, బొడ్డుపల్లి దశరథం, విప్పలపల్లి జితేందర్ యాదవ్ ,జబ్బు యాదయ్య, రమావత్ దస్రు నాయక్, బొడ్డుపల్లి సత్యం, కిన్నెర యాదయ్య, వెంకటయ్య, బొడ్డుపల్లి మల్లేష్, హొటల్ నిర్వాహకులు వస్కుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసుల అన్నపూర్ణగా డాక్టర్ లయన్ నీలి ప్రకాష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 171 వ వారం కార్యక్రమంలో భాగంగా.ఓ అజ్ఞాత వ్యక్తి పంపిన వితరణ.కీర్తిశేషులు గంటి సుబ్బారావు మాష్టారు వర్థంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణ లతో చర్ల శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 250 మందికి ఉచిత అన్న సంతర్పణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదలకు ఈ విధంగా సేవలందించడం ఎంతో పుణ్యకార్యమని,ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరిటాల రమణ, దొడ్డి సూరిబాబు,రౌతు నర్సింహారావు, శిరిపురపు శివ,కొంగూరు నర్సింహారావు, గొట్టిపాటి శ్రీనివాసరావు,దొడ్డ ప్రభుదాస్, పాశికంటి సంతోష్,దొడ్డి తాతారావు, చందమల్ల రాజు,ఉమ్మలేటి మల్లికార్జునరావు,కర్ణాటి మధు,చింతల రాము,పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయమాలమహానాడుమహిళాజిల్లాకమిటీఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




జాతీయ మాల మహానాడు మహిళా జిల్లా కమిటీ ఎన్నిక అధ్యక్ష, కార్యదర్శులుగా.బోడ దివ్య,మద్దేటి జయ.సంఘం బలోపేతం కోసం శక్తి వంచనమేర పనిచేస్తాం.దివ్య,జయ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు,జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా బోడ దివ్య, మద్దేటి జయ లను నియమించినట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి తెలిపారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండలం, కృష్ణ సాగర్ గ్రామంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి అధ్యక్షతన జరిగిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి జిల్లా మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులను నియమించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షురాలుగా పినపాక నియోజకవర్గం లోని బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గ్రామానికి చెందిన బోడ దివ్య ను జిల్లా అధ్యక్షురాలుగా,జిల్లా ప్రధాన కార్యదర్శిగా భద్రాచలం నియోజకవర్గం,భద్రాచలం పట్టణానికి చెందిన మద్దేటి జయలను నియమించినట్లు ఆయన తెలిపారు.వీరి ఇరువురు గత ఐదు, ఆరు సంవత్సరాలుగా జాతీయ మాల మహానాడు ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు దివ్య, జయ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్ష,కార్యదర్శులు గా నియమించిన జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ మాల మహానాడు సంఘాన్ని పటిష్టం చేయడం కోసం శక్తి వంచన మేర కృషి చేస్తామని వెల్లడించారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జాతీయ మాలమహానాడు ను బలోపేతం చేసే దిశలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి నూతన కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్ల మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు,సీనియర్ నాయకులు బేతం బాబు,ఆన్తోటి నాగరాజు,ఉసిల్ల రాజేష్,గడేసుల జ్యోతి,గడేసుల మాధవి,బల్ల చంద్రకళ,నల్ల సరోజిని, ఎడ్ల మేరీ,పిల్లి సుశీల,ఉండేటి సుగుణ, పిల్లి పుష్ప,గుర్రం సావిత్రి, ఉల్లోజు కుమారి,గడేసుల సామ్రాజ్యం, కందుకూరి చిన్నక్క,సర్వేశ్వరరావు,బల్ల సందీప్,ఎడ్ల రాజు,ఎడ్ల శ్రీను,పిల్లి నాని, బొజ్జ ప్రేమలత,తదితరులు పాల్గొన్నారు.

# 12 నుండి నెమలి శ్రీ వేణుగోపాలుని బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఎన్టీఆర్ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వర్ధిల్లుతున్న గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీన ప్రారంభమై17వ తేదీ వరకు జరగనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. శ్రీ స్వామివారి కళ్యాణానికి ఉమ్మడి కృష్ణ, ఖమ్మం మరియు ఉభయగోదావరి జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని చెప్పారు. ప్రధానంగా 14వ తేదీ రాత్రి శ్రీ స్వామివారి కళ్యాణం జరగనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందలన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సందర్భంగా ఆమె తెలియజేశారు.




# చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

సామినేని ఉదయభాను చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా మధిర జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తాళ్లూరు డేవిడ్ మాట్లాడుతూ . మధిర నియోజకవర్గం లో ఉన్నటువంటి పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు సానుభూతిపరులు పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావ సభకు వచ్చి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్ర, ఎర్రుపాలెం మండల కోఆర్డినేటర్ మిర్యాల నాగేశ్వరావు మధిర మండల నాయకులు పగడాల పవన్, చింతకాని మండల నాయకులు ఎస్కే హమీద్ బోనకల్ మండల నాయకులు ఎస్కే సుభాని రాజశేఖర్ సంఘపు నరేంద్ర మోషే ఎస్ కే నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ మీద మరో కుట్ర గ్రూప్ ఫలితాలను ప్రకటించ బోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

-గంగారపు శ్రీనివాస్ మాదిగ. ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి:జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మొదటిరోజున చేపట్టడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ.ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి,బొడ్డు శాంతిసాగర్ మాదిగ.ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగల మీద అలాగే ఎస్సీ వర్గీకరణ కోరే దళిత కులాల మీద మరో కుట్ర జరుగుతుంది ఎస్సీ వర్గీకరణ అతి త్వరలో పూర్తి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకవైపు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కాకముందే ఈ నెల10 నుండి గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించ బోతున్నట్లు అలాగే ఈ నెల 11 న గ్రూప్ 2, ఈనెల 14న గ్రూప్ 3, ఈనెల 17న హాస్టల్ వార్డెన్ ఆఫీసర్, ఈనెల 19న ఎక్స్టెన్షన్ ఆఫీసర్,ఫలితాలు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించినది అంటే ఎస్సీ వర్గీకరణ జరక ముందుకే అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలను మాలలకు కట్టబెట్టాలని కుట్ర ప్రారంభ మైనది దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తున్నట్లు మాదిగలను వర్గీకరణ కోరశక్తులను భ్రమల్లో పెడుతూనే మరోపక్క మాలల ఒత్తిడికి తలోగ్గి మాదిగ ప్రజలకు మరియు ఎస్సీ వర్గీకరణ కోరే దళిత కులాలకు తీరని అన్యాయం చేయబోతుంది ఈ కుట్రాలను తక్షణమే ఎదురుకోవడం మన ముందున్న ప్రథమ కర్తవ్యం కర్తవ్యంగ గుర్తించి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయి వర్గీకరణ చట్టం ద్వారానే ఎస్సీ వర్గీకరణ ద్వారా ఉద్యోగ నియామకాలను ఉద్యోగ ఫలితాలను చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ దీక్షలో పాల్గొన్నవారు పుట్ట ప్రశాంత్ మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మాచర్ల బాబు.మాదిగ.వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు,చిలుక రాజు మాదిగ.ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి,బొడ్డు రమణాకర్ బీఆర్ఎస్ మండల నాయకులు.ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టె శంకర్.పుట్ట ప్రదీప్.బొడ్డు ప్రణయ్.పుట్ట చైతన్య,కమ్మపాటి స్వామి.ఎలా అభిషేకు.గంగారపు ప్రవీణ్,దేవర సంపత్.కొట్టె సృజన్.తదితరులు పాల్గొన్నారు...

# శ్రీశ్రీశ్రీ ఇంజమ్మ అవ్వ గుడి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన...

మాజీ జెడ్పిటిసి బి ఆర్ఎస్ పార్టీ బాసుశ్యామల,హనుమంతు నాయుడు,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి9( ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఇంజమ్మ అవ్వ గుడి ప్రారంభోత్సవానికి హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,అమ్మవారి ఆశీస్సులను పొందారు. అంతక ముందు,గ్రామస్తులు వారికి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అనంతరం,బాసు హనుమంతు నాయుడు దంపతులను గ్రామస్తులుపార్టీనాయకులుశాలువా,పూల మాల లతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ..ఇంజమ్మఅవ్వఆశీస్సులతోనియోజకవర్గంలో ప్రజలందరుఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతోఉండాలనిమనస్ఫూర్తిగాఆకాంక్షించారు.రైతులు అభివృద్ధి చెందాలి పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలని బాసు హనుమంతు నాయుడు అన్నారు.ఈకార్యక్రమంలోపార్టీనాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణమండపనిర్మాణాని కి భూమి పూజ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి మార్చ్ 09

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శ్రీ సీతారామచద్రాలయం ఆవరణలో దైవ కార్యక్రమాల కోసం,భక్తుల,గ్రామప్రజల అవసరార్థం రామాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల ఆశీర్వచనంతో ఆంజనేయ స్వామి సంకల్పబలంతో ,భక్తుల , దాతల సహాయ సహకారాలతో కమిటీ సభ్యులు,గ్రామ ప్రజల సమక్షంలో కళ్యాణ మండపం కొరకు ఆదివారం ఉదయం సుముహూర్తం సమయంలో ఆలయ అర్చకులు చెరుకు మధు శర్మ మంత్రోచ్చరణాల మధ్య భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు ,ప్రధాన కార్యదర్శి సల్ల రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బోయిన నరేందర్ ,కోశాధికారి ఐలేని గంగారెడ్డి కార్యవర్గ సభ్యులు రమాపతి రావు కమిటీ సలహాదారులు మోహన్, మోహన్ రెడ్డి,రాజేశ్వర్ రావు,గ్రామపెద్దలు భీమారెడ్డి, గుర్రు మల్లారెడ్డి,యూత్ సభ్యులు భగత్ పటేల్, కర్ణాకర్,రవికిరణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సీసీ రోడ్ల శంకుస్థాపనలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి కృష్ణజ కాలనీలో సీసీ రోడ్ లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. నిజాంపేట్ మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 25,00,000 లక్షల రూ. మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి. అనంతరం కాలనీ మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలని కాలనీ వారు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు.కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె జనార్దన్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, జీవన్ రెడ్డి, జై సింహ రెడ్డి, నాగేశ్వర్ రావు, విజయ్ మరియు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు



# జై పద్మశాలి జై మార్కండేయ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో అఖిలభారత పద్మశాలి సంఘం 17వ మహాసభ

ప్రజా గొంతుక మార్చి 9 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



జై పద్మశాలి జై మార్కంఈరోజు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగిన అఖిలభారత పద్మశాలి సంఘం 17వ మహాసభ మరియు తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి 8వ మహాసభలకు విచ్చేసి సభను విజయవంతం చేసిన దేవరకొండ నియోజకవర్గం మండల అధ్యక్షులు కార్యదర్శులకు కుల బాంధవులకు మరియు దేవరకొండ పట్టణ పద్మశాలి సంగం అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి మరియు కార్యవర్గ కమిటీ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శిరం దాసు కృష్ణయ్య తెలిపారు



## వివాహ నిశ్చయతాంబూల శుభకార్యానికి హాజరైన ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు...

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగుడెం గ్రామంలో సుంకర సత్యం. కనకమ్మ దంపతుల కుమారుడు వివాహ నిశ్చయ తాంబూల శుభకార్యానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు గారు హాజరై నూతన వధూవరులను గోపి. త్రివేణి ఆశీర్వదించారు...ఈ కార్యక్రమంలో బోయిన నరసింహారావు జిడుగు గోపి నాగబాబు బోయిన చందరావు లింగ వేణు మేకల సాయి బోయిన లక్ష్మణరావు మేకల కిట్టు తదితరులు పాల్గొన్నారు...

## బ్యాంకులో చోరీకి ప్రయత్నం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 9 :




మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామంలోని యూనియన్ బ్యాంక్ చోరీకి ప్రయత్నం చేస్తుంటే దొంగలు బ్యాంక్ పై పోర్షన్లు ఉంటున్న యజమాని శబ్దాలకు మేలుకు రావడంతో వచ్చి చూడగా పారిపోవడానికి ప్రయత్నించిన దొంగలు ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు పూర్తి విచారణ చేసిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని శివంపేట పోలీసులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

# బైర్కాన్ పల్లి గ్రామంలో కనుల విందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీ )లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు బ్రహ్మోత్సవాలలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్
మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహాకారంతో మొదటి బహుమతి రూ. 75 వేల నగదు అందజేత వై.రవీందర్ యాదవ్ బండలాగుడు పోటీలను ప్రారంభించారు
కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన... బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె నర్సింగ్ రావు, ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీ లక్ష్మీనరసింహ ఆశీస్సులు ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని తెలియజేశారు.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం భైరఖాన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు కనుల విందుగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే ఆదివారం దేవాలయానికి భక్తుల పోటెత్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో బండలాగుడు పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ బండలాగుడు పోటీలను ప్రారంభించిన అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా రూ. 75 వేల నగదును మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఇవ్వడం పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని, స్వామివారి కృప దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి యేటా గ్రామంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని, మన హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, పాటించవలసిన బాధ్యత మనందరి పై ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు యాదగిరి రావు, పెంటనోళ్ళ యాదగిరి, కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మీనారాయణ నాయకులు ప్రేమ కుమార్ గౌడ్, జమాల్ ఖాన్, సాజిద్, వేణు, ద్రోణాచారి, బాబు, యాదగిరి, భాస్కర్, రామకృష్ణ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు..



## రేపు కొండమల్లేపల్లి మండలంలో ఎమ్మెల్యే బాలు నాయక్ గారి పర్యటన.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 9, కొండమల్లేపల్లి.

తేది 10.03.2025 సోమవారం రోజు కొండమల్లేపల్లి మండలంలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు కావున కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు. సమయం ఉదయం 10:30 కు కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐతపాక ప్రభుదాస్.

## తుక్కుగూడలో జరిగే జిల్లా స్థాయి సెమినార్ ను విజయవంతం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తుక్కుగూడలో మార్చి 11న నిర్వహించే జిల్లా స్థాయి సెమినార్ విజయవంతం చెయ్యాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపు . తుక్కుగూడ .....9,03.2025సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు పానగంటి పర్వతాలు మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి బి దత్తు నాయక్ లతో కలిసి ఆదివారం నాడు ఒక ప్రకటనలో విడుదల చేశారు సిపిఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కమ్యూనిస్టు పార్టీ చారిత్రక నేపథ్యాన్ని పోరాటాల చరిత్రను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించడానికి మార్చి 11న జరిగే సెమినార్ లో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారుతుక్కుగూడ పట్టణంలో మార్చి 11వ తేదీన సెమినారు నిర్వహిస్తామని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హర గోపాల్ పాశం యాదగిరి హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్ లో వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నరసింహ సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కందుకూరు మండల కార్యదర్శి కే రాజు యువజన సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మణాచారి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కనుల విందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్
మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహాకారంతో మొదటి బహుమతి రూ. 75 వేల నగదు అందజేతలి ప్రజా గొంతుక,/కేశంపేట

కేశంపేట మండలం భైరఖాన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు కనుల విందుగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలో భాగంగా ఆదివారం నాడు దేవాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో బండలాగుడు పోటీలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్‌లి బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా రూ. 75 వేల నగదును మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మరియు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహాకారంతో మొదటి బహుమతి రూ. 75 వేల నగదు అందజేతలి వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని, స్వామివారి కృప దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి యేటా గ్రామంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని, మన హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, పాటించవలసిన బాధ్యత మనందరి పై ఉండాలని అభిప్రాయపడ్డారు. పాల్గొన్న నాయకులు మరియు గ్రామస్థులులి ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు యాదగిరి రావు, పెంటనోళ్ళ యాదగిరి, కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మీనారాయణ నాయకులు ప్రేమ కుమార్ గౌడ్, జమాల్ ఖాన్, సాజిద్, వేణు, ద్రోణాచారి, బాబు, యాదగిరి, భాస్కర్, రామకృష్ణ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలు గ్రామస్థుల మధ్య ఐక్యత మరియు భక్తిని మరింత పెంచాయి.







## నూతన గృహప్రవేశాలకు హాజరైన...

జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాస్ హనుమంతు నాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి9( ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం లోని విఠలాపురంగ్రామం,కేటి దొడ్డిమండలంలోని చింతలకుంట గ్రామాలలో జరిగిన నూతన గృహప్రవేశాలకు హాజరై, పూజా కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బాసు హనుమంతు నాయుడును, ఇంటి యజమానులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ధర్మ రక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్య కార్యక్రమాలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా: మార్చి:09





నల్లగొండ జిల్లా త్రిపురారం మండల పరిధిలోని మాటూరు గ్రామపంచాయతీ చౌళ్ల తండాలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి ముఖ్య అతిథిగా మాటూరు గ్రామ పంచాయతీ మాజి సర్పంచ్ పాండు నాయక్ చేతుల మీదిగా ధూప దీప నైవేద్య కార్యక్రమం చేయడం జరిగింది. మరియు కామారెడ్డి గూడెం గ్రామ పంచాయతీలోని కొలువైయున్న శ్రీ కోదండ రామాలయానికి ముఖ్య అతిథి గా త్రిపురారం మండల మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డీ చేతుల మీదుగా ధూప దీప నైవేద్య కార్యక్రమం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ మన పెద్దలు నిర్మించిన పురాతన దేవాలయాలకు ధర్మ రక్షణ ఫౌండేషన్ వారు నిత్య పూజలు జరగాలని ఉద్దేశంతో ప్రతినెల వాళ్లు ఇస్తున్న ధూప దీప నైవేద్య ప్యాకేజీ ని గ్రామస్తులు ఉపయోగించుకొని మన పురాతన దేవాలయాలలో నిత్య పూజలు చేయవలసిందిగా కోరారు. అలాగే నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ధర్మ రక్ష ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్రీ అనుముల నవీన్ కుమార్ , ఉపాధ్యక్షులు మేదరి సైదులు , నర్సింగ్ స్వాతి- సైదులు, ఫౌండేషన్ త్రిపురారం మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, సభ్యులు , జొన్నలగడ్డ జితేందర్ రెడ్డి , కుంచం రాము, నాగయ్య , ప్రవీణ్ , సిద్ధాంతి కృష్ణ ,లచ్చునాయక్ , సంపత్,కొండ లింగయ్య , మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులలొ దాగి ఉన్న సృజనాత్మకతను వెతికి తీయడం కోసమే టాలెంట్ టెస్ట్

విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలు రాయాలి/ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ల శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయాలని , విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకమైన వ్యక్తి తీయడం కోసం ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ , తిగుళ్ల శ్రీనివాస్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలలో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులతో సమస్యలే కాకుండా విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మక తీయడం కోసం నిరంతరం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,త్వరలో రాబోయే పదవ తరగతి పరీక్షలను ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ధైర్యంగా రాసి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రుల కళ్ళని నిలబెట్టాలని అన్నారు. విద్యార్థులు ముందుగా భయాన్ని విడిచిపెట్టి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడ జరుగుతుంది, చదివే అన్నింటికీ మూలమని ఉన్నతంగా చదివి జీవితంలో మంచి స్థానంలో ఉండాలని అన్నారు. ఉన్న తక్కువ సమయాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ చేసే కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, ఎస్ఎఫ్ఐ నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్టులో 300 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరై పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుల రుద్రగోని మధు, దోనూరి శ్రావణ గర్ల్స్ కమిటీ నాయకురాలు దివ్య ప్రవళిక ప్రసన్న నయకులు వరుణ్ సాగర్ వెంకట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ కూచిపూడి డాన్సర్ అవార్డు అందుకున్న చాపల అనుపమ

ప్రజాగొంతుక (మెదక్ జిల్లా ప్రతినిధి మార్చ్ 9 )

ఉత్తమ కూచిపూడి డాన్సర్ అవార్డ్ అందుకొన్న జోగిపేట పట్టణంకు చెందిన చిన్నారి చాపల అనుపమ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విసన్ నేషనల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారి ద్వార ఈరోజు హైదరాబాదు నగరంలోని రవీంద్ర భారతిలో అనుపమ ఉత్తమ కూచిపూడి అవార్డును అందచేసారు ఈ రోజు హైద్రాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లో శ్రీ దైవజ్ఞ శర్మ అనుపమకు ఉత్తమ కూచిపూడి నృత్య అవార్డు అందచేసారు. అనుపమ సంగారెడ్డి పట్టణంకు చెందిన నాట్య గురువు గీత యజ్ఞశ్రీ వద్ద కూచిపూడి నృత్య శిక్షణ పొందుతున్నది. జోగిపేట పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ పూర్వ విద్యార్థిని అనుపమను ఆ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వరరావుతో పాటు అథితులు అందరు అభినందించారు.

## ఎం.ఎస్ ఫిట్నెస్ జిమ్ ను ప్రారంభించిన శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):



మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలోని మంకల్ చౌరస్తాలో గుండ్యాల శ్రీకాంత్ మరియు శశి నూతన ఎం.ఎస్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు, మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు ఎం.ఎస్ ఫిట్నెస్ జిమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, రాజమోని రాజు ముదిరాజ్, బాకీ విలాస్, బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఆంజనేయులు, కుక్కల కృష్ణ, దొంత్రమోని రాజు, బరిగెల శ్రీధర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ షాపురం ప్రశాంత్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## .నూతన డయాగ్నోస్టిక్స్ సెంటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం.


గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 9 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ పట్టణ మున్సిపాలిటీ లో నూతన శ్రీ లక్ష్మీనరసింహ డయగ్నోస్టిక్స్ సెంటర్ ల్యాబ్ నేడు ప్రారంభోత్సవంనకు ముఖ్య అతిథిగావచ్చినబిఆర్ఎస్వ్ జిల్లాకోఆర్డినేటర్ కురువ పల్లయ్య రుబ్బెన కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు ముదిరాజ్ మరియు నిర్వాహకులు నరసింహ, నరేంద్ర గార్ల ఆహ్వానం మేరకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టిప్పర్ డ్రైవర్ ప్రమాదవశాత్తు మృతి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



కాజీపేట మండలం మడికొండ వాసి అయిన చెపురి అనిల్ అనే వ్యక్తి టిప్పర్ డ్రైవర్ గా పనిచేస్తున్న ఇతను ఈ రోజు తెల్లవారు జామున 3:00 గంటల ప్రాంతంలోఎల్కుర్తి శివారులోని శంకర్ రెడ్డి వెంచర్ లొ మట్టి తొలడానికి టిప్పర్ నడుపు కుంట వెళ్లి మట్టి లోడు ను అన్లోడ్ చేసి టిప్పర్ డబ్బా ను కిందికి దించకుండా వస్తుండగా అట్టి వెంచర్ యొక్క ఆర్చ్ కి టిప్పర్ డబ్బా తాకగా ప్రమాదవశాత్తు ఆర్చ్ కూలి టిప్పర్ క్యాబిన్ మీద పడడం వలన టిప్పర్ నడుపుతున్న అనిల్ చనిపోవడం జరిగింది అతని భార్య ఊర్మిళ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు...

## పుస్తె మెట్టెలు అందజేసిన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 9:



సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్లమొల స్వప్న ప్రభాకర్ దంపతుల కూతురు దేవిశ్రీ సుదర్శన్ దంపతుల వివాహానికి పుస్తె మెట్టలు బహూకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ పుస్తె మెట్టెలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొన్నాల వెంకటేశం,బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,బండారి సాయి,కిరణ్,కుమ్మరి ప్రసాద్,బోను విక్రమ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత విలువలతో లక్ష్యాలను సాధించాలి

రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మార్చ్ 9 )





రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం హవేలీ ఘన్పూర్ మండలంలోమహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్ కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ నేపథ్యంలో పాఠశాలల్లోని వంట గదిని పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే వంట సరకులను నిల్వ చేసే గదిని తనిఖీ చేసి, పప్పులను, వంట నూనె, బియ్యాన్ని, కూరగాయలు, ఆకుకూరలు, తదితరాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అలాగే పాఠశాలల్లోని మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రయోగశాలలు, తరగతి గదులను తనిఖీ చేసి, నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, సరకుల నిల్వ రిజిస్టర్, వార్డెన్స్ హాజరు రిజిస్టర్, తదితరాలను తనిఖీ చేసి, ఈ రిజిస్టర్లలో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారుఅదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి, ఎక్కడ నుంచి వచ్చారు? ఎలా చదువుతున్నారు? ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని సమయానికి అందిస్తున్నారా? వంటి వివరాలను అడిగి తెలుసుకుంటూ,వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని మార్గనిర్దేశం చేశారు.

# మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వరక్షణ, యుద్ధ నైపుణ్యం సాధ్యం





మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లి ప్రజా గొంతుక /కేశంపేట

మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వరక్షణ మరియు యుద్ధ నైపుణ్యం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు. మార్షల్ ఆర్ట్స్ యొక్క ప్రాముఖ్యత ప్రాచీన కాలం నాటి నుంచి మార్షల్ ఆర్ట్స్ తో మానవునికి సంబంధాలు ఉన్నాయని, ఒక్కో దేశంలో ఒక్కో పేరుతో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతుంటారని అంజయ్య యాదవ్ చెప్పారు. నేటి యువత మరియు చిన్నారులు మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం సాధించాలని, చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో కూడా శిక్షణను పొందాలని సూచించారు. మార్షల్ ఆర్ట్స్ పై వివిధ ప్రాంతాలలో, గ్రామాలలో శిక్షణ ఇవ్వడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. లిబాలబాలికలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణలి ముఖ్యంగా బాలబాలికలు ఈ విద్యలో శిక్షణ పొందుతే స్వీయ రక్షణ తో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని తెలిపారు. కొత్తూరు మండల కేంద్రంలో మార్షల్ ఆర్ట్స్ పోటీలను నిర్వహించడం సంతోషకరమని, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, నతరాజ్, కౌన్సిలర్లు రాజేందర్ గౌడ్, యాదయ్య, బాలరాజు, శ్రీశైలం, రవి నాయక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యువత మరియు చిన్నారులలో మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తిని పెంచడంతోపాటు, వారి ఆరోగ్యం మరియు స్వీయ రక్షణ నైపుణ్యాలను మెరుగుపరచడంలో సహాయపడుతుందని భావిస్తున్నారు.

# భూగర్భ జలాలు అడుగంటడంతో ఎండిపోతున్న పంటలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం మందోల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఎండిన వరి పంటలను సందర్శించిన బిజెపి నాయకులు రైతులు వల్లూరి శ్రీను, వల్లూరి వెంకటయ్య,నెట్టు లింగయ్య ,వల్లూరి శ్రీశైలం వరి పంట భూగర్భ జలాలు అడుగంటడంతో ఎండిపోతున్న పంటలను గొర్రెలు మేకలు మేపుచున్నారు.కొద్ది దూరంలో పిలాయిపెల్లి మూసి కాలువ వెళ్లుచున్నా ఈ రైతులకు ఉపయోగం లేకుండా పోయింది స్థానిక అధికారులు మండలంలోని అన్ని గ్రామాలలో ఎండుచున్న వరి పంటలను సందర్శించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేసి రైతులకు నష్టపరిహారము అందించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది కిలోమీటర్ దూరం నుండే మూసి పిలాయిపెల్లి కాలువ నీటిని ఈ గ్రామ రైతులకు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం వెంటనే ఆ ప్రాంతానికి సాగునీరు అందించనట్లయితే రైతులు ఇంకా నష్టపోయే ప్రమాదం ఉన్నది తక్షణమే యుద్ధ ప్రాతిపతకన ప్రత్యామ్నాయ%శీ% ఆలోచించాలని భారతీయ జనతా పార్టీ కోరుచున్నది 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చలేకపోయారు కనీసం రైతులని ఆదుకునే ఆలోచన చేయాలని ఈ తెలంగాణ ప్రగల్బాల ప్రభుత్వానికి బిజెపి నాయకులు పత్రిక ముఖంగా తెలియజేస్తున్నారు ఈ పర్యటనలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోకు నాయకులు ఊడుగు యాదయ్య గౌడ్ చినుకని మల్లేశం యాదవ్ కట్ట కృష్ణ ఆధారపు సత్తయ్య కాయితి ముత్యాలు తేలు కుంట్ల శ్రీధర్ పబ్బు వంశీ బాతరాజు సైదులు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చింది కానీతెలంగాణకు నీళ్లు మాత్రం రాలేదు...!

నీళ్లు ఇవ్వకుండా తెలంగాణ ఇచ్చారు..! తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులు నదులు కేంద్రం చేతిలోకి వెళ్ళాయి..!
తుఫాన్ కంటే తీవ్రమైంది కరువు ..! 80 సంవత్సరాలు దాటినా పాలమూరు జిల్లాకు నీళ్లు రాలేదు..!
పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి..! ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యింది, కానీ తెలంగాణకు నీళు మాత్రం రాలేదని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని "భారత రాజ్యాంగం సవాళ్ళు" అనే అంశంపై సెమినార్ కార్యక్రమాన్ని టిజెఎసి నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కానీ, తెలంగాణకు నీళ్లు మాత్రం రాలేదని, నీళ్లు ఇవ్వకుండా తెలంగాణ ఇచ్చారని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులు మరియు నదులు కేంద్రం చేతిలోకి వెళ్ళాయని, రాబోయే రోజుల్లో కరువు వచ్చే అవకాశం ఉందని, తుఫాను కంటే తీవ్రమైంది కరువు అని హెచ్చరించారు. 80 సంవత్సరాలు దాటిన పాలమూరు జిల్లాకు చుక్క నీళ్ళు రాలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. నీళ్ల కోసం పాలమూరు జిల్లా 14 నియోజకవర్గాల ప్రజలు ఉద్యమానికి సిద్ధమవుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా లక్ష్మీదేవి రిజర్వాయర్ ను నిర్మించి రైతులకు త్రాగు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాంటి వారే ప్రజలను ఓట్లు అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అర్జునప్ప, రవీంద్రనాథ్, తిరుమలయ్య, నర్సింహులు, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా తెలంగాణలో నీటి సమస్యలను ప్రజల ముందుంచడం, ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవడానికి ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# .గద్వాల జిల్లాకు నూతన వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయండి.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 9( ప్రజా గొంతుక):



గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 8 వ్యవసాయ కళాశాలలు ఉండగా మరో మూడు నూతన వ్యవసాయ కళాశాలలు నిజామాబాద్, సూర్యాపేట, కొడంగల్ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో దక్షిణాన చిట్టచివరి జిల్లా అయిన జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు80%ప్రజలువ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తు ఉన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాలో దాదాపు ఏవి కూడా గత బి ఆర్ఎస్ ప్రభుత్వం ,ప్రస్తుత పాలకులు ఏది ఏర్పాటు చేయలేదు అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణ, తుంగభద్ర నదుల మధ్య నాణ్యమైన సాగు పొలాలు కలిగినటువంటి ప్రాంతం.ఈ జిల్లా మీదుగారెండుజాతీయరహదారులు ఉండటంవల్ల ఇక్కడ తయారైన నాణ్యమైన విత్తనాలు అనేక రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉంటుంది.దేశంలోని నాణ్యమైన విత్తనాలు పండించే నాణ్యత గల మట్టి జోగులాంబ గద్వాల జిల్లాలో కలదు. ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే అనేక పంటలకు నాణ్యమైన విత్తనాలు అనేక మంది రైతులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది.దేశంలోనే సుమారు 50% పైగా కాటన్ సీడ్ ఈ జోగులాంబ గద్వాల జిల్లాలో నే పండిస్తున్నారు. ఇక్కడ పండించిన కాటన్ సీడ్ దేశవ్యాప్తంగా ఉన్న అన్నిరాష్ట్రాలరైతులకువెళుతుంది.నూతన వ్యవసాయ కళాశాల ఏర్పాటైనట్టయితే ఈ ప్రాంత రైతులకు అనేకమైన పంటలకు నూతన నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది అన్నారు.అలాగే రైతులకు అధునాతన వ్యవసాయ పరికరాలు తయారు చేయడం, ఉత్తమ వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, వ్యవసాయ రంగంలో చీడపీడల నివారణకోసంనేరుగాశాస్త్రవేత్తలను రైతులు కలవడం వంటి అనేక ప్రయోజనాలు ఈ ప్రాంత రైతులకు సమకూరుతాయి.అందువలన జోగులాంబ గద్వాల జిల్లాకు నూతన వ్యవసాయ కళాశాల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ జోగులాంబ జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లు డికె. స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, బిజెపి సినియర్ నాయకులు బండల వెంకట రాములు,దేవా దాస్, మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,చెను గోనిపల్లి శ్రీను,డబ్బిలేటి నరసింహ,రాజు ,ప్రదీప్న తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల వివరాలను ప్రకటించింది

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



అసెంబ్లీలో సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ స్థానాలు దక్కగా, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. విజయశాంతి, అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్ నాయక్ లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన జారీ చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు రేపు నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది. ఈ నెల 20న ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు కూడా జరగనుంది. అభ్యర్థుల ఎంపిక కోసం కీలక చర్చలుఈ అభ్యర్థుల ఎంపిక కోసం ఏఐసీసీ పెద్దలు రాష్ట్ర నాయకులతో కీలక చర్చలు జరిపారు. సీమె రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ముఖ్య చర్చలు జరిపారు. అనంతరం ఆదివారం సాయంత్రం అభ్యర్థులను ఖరారు చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన విడుదల చేసింది. సీపీఐకి స్థానం కేటాయింపు కాంగ్రెస్ పార్టీకి 4 స్థానాలు దక్కినప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల్లో సపోర్ట్ చేసినందుకు గాను సీపీఐకి ఒక స్థానాన్ని కాంగ్రెస్ కేటాయించింది. ఈ ప్రకటన ద్వారా కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను అధికారికంగా ప్రకటించింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మరియు సీపీఐ మధ్య కలిసి పనిచేసే అవకాశం ఉంది.

# కరువు నేలకు కృష్ణమ్మ నీళ్లు





పట్టు పట్టి సాధించిన రాజ గోపాల్ రెడ్డి సొంత ఖర్చులతో కాలువ తవ్వించడంతో చెరువుల్లోకి కృష్ణమ్మ జలాలు
తమ ప్రాంతానికి వచ్చిన కృష్ణా జలాలకు ప్రజలతో కలిసి జలహారతి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని చెరువులను నింపడానికి తన సొంత డబ్బులతో కిలోమీటర్ మేర కాలువ తవ్వించి కృష్ణా జలాలతో చెరువులను నింపుతున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.మునుగోడు మండలంలోని రత్తిపల్లి, బీరెల్లిగూడెం,పులిపల్పుల గ్రామాలకు సాగునీరు అందించే పులిపలుపుల చెరువులోకి కృష్ణా జలాలు చేరడంతో కృష్ణా జలాలకు ప్రజలతో కలిసి పూజలు చేశారు.అనంతరం బైక్ పై డొంకదారిలో కృష్ణా జలాలు పారుతున్న ప్రాంతం తోపాటు చెరువులోకి ఎలా చేరుతున్నాయని పరిశీలించారు.చెరువు కట్ట వద్ద నుండే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి వీలైనంత తొందరగా చెరువులు నింపేలా నీటిని పెంచాలని అన్నారు.ఇప్పటికే భూగర్భ జలాలు కనిష్ట స్థాయికి పడిపోతున్న తరుణంలో గ్రామాలలో సాగునీటికి తాగునీటికి ఇబ్బంది కలగకుండా కృష్ణా జలాలతో చెరువులు నింపుతున్నారు.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో తమ గ్రామాలలోని చెరువులకు కృష్ణానది జలాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు.



# పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21,000 నగదు తోపాటు పట్టుచీర కానుక

మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5,000 ఆర్థిక సాయం ప్రజా గొంతుక /షాద్ నగర్


పేదింటి వివాహాలకు ఆర్థిక సహాయం అందించే జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పరంపర కొనసాగుతోంది. ఈ ట్రస్ట్ చైర్మెన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా పేదింటి వివాహానికి 21,000 నగదు ఆర్థిక సాయంతో పాటు, మేనమామ కట్నం కింద పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు.ఆదివారం కద్తాల్ మండల కేంద్రానికి చెందిన కోషిక లక్ష్మమ్మ మరియు జగన్ దంపతుల కూతురు రోజా వివాహానికి ఈ సహాయం అందించబడింది. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కూడా 5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, రైతు సమితి అధ్యక్షులు నరసింహ, మాజీ డైరెక్టర్ లయాక్ అలీ, మాజీ ఉపసర్పంచ్ శారద, పాండు, నాయకులు సిహెచ్ మహేష్, యాదయ్య, జంగయ్య, శ్రీను, రాజు, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ విధంగా పేదింటి వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా సామాజిక బాధ్యతను నిర్వహిస్తున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇతర నాయకుల ప్రయత్నాలు అభినందనీయమైనవి.

# ఆరె కటిక బహిరంగ సభను పార్టీల కతీతంగా విచ్చేసి విజయవంతం చేయాలి

దక్షిణ భారత కటిక్ సంఘం కోశాధికారి మండికారి బాలాజీ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్ర ముఖ్యమంత్రి సూచన మేరకు రేపు హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తున్న ఆరె కటిక బహిరంగ సభను పార్టీల కతీతంగా విచ్చేసి విజయవంతం చేయాలని దక్షిణ భారత కటిక్ సంఘం కోశాధికారి మండికారి బాలాజీ అన్నారు. రాష్ట్రంలో ఉన్న నేతలంతా ఒక్క తాటి పైకి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సభకు విచ్చేసే మంత్రులు నిజాయితీగా ఆరె కటికలకు సరియైన హామీ ఇవ్వాలని కోరారు.స్వాతంత్ర్య%శీ% 78 సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో చట్టసభలలో కాలుమోపలేదని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం బాల్కొండ,పాలమూరు బహిరంగ సభలలో ఆరె కటికలకు న్యాయం చేస్తామని చెప్పి మోసం చేశారని మండికారి బాలాజీ ఆరోపించారు. ఆ హామీల అమలుకై ఎన్నో ఉద్యమాలు కూడా చేశామని చివరకు ప్రగతి భవన్ లో మాటిచ్చి కూడా నెరవేర్చలేదని ఆయన గుర్తు చేశారు. అప్పటి మంత్రులు బీసీ డి గ్రూపు నుండి బీసీ ఏ లోకి మారుస్తామని చెప్పి ఆ మాటను కూడా నిలబెట్టుకోలేదని మండికారి బాలాజీ అన్నారు. దేశంలో మెజారిటీ రాష్ట్రాలలో ఎస్సీలలో ఉండటం వల్ల రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా, విద్యలో,అగ్ర భాగాన ఉన్నారని కానీ ఇక్కడ బీసీ డి లో ఉండటం వల్ల అన్నింట్లో వెనకబడి పోయారని అయన అన్నారు. ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం అయినా గోస పడుతున్న ఆరె కటికలకు ఆదుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆరె కటికలకు సరియైన హామీ ఇవ్వాలని మండికారి బాలాజీ కోరారు. ఆరె కటికల డిమాండ్ వెంటనే పరిష్కరించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అయన కోరారు. ఆర్థికంగా ఎంతో వెనకబడిఉన్న ఆరె కటికలను రాజ్యసభ,శాసన మండలికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్యాణ్ కార్ శ్రీనివాసులు, రాఘవ,లింగకారి బాలాజీ,రాజారామ్,రఘు చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి 15వ వార్డుకు చెందినటువంటి బాబు సారు కుమారుడి రిసెప్షన్ శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ దామెరలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉబ్బు వెంకటయ్య,కానుగుల వెంకటయ్య,రావుల స్వామి, ఆవుల యేసు,కొండూరు వెంకన్న,అచ్చయ్య పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

సమాజంలో అందరూ సోదరభావంతో మెలగాలి షాద్ నగర్ పట్టణం కింగ్ ప్యాలెస్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో





ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనదని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బీఆర్ఎస్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు గౌస్ జానీ షాద్ నగర్ పట్టణం కింగ్ ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని, ఇది మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఇఫ్తార్ విందు ద్వారా సోదరభావం పెంపొంది, లౌకిక విలువలను కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యతాభావాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్లు కానుగు ఆనంతయ్య, యుగంధర్, వెంకట్రామిరెడ్డి, బచ్చలి నరసింహా, శ్రీను గౌడ్, ఈశ్వర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు చెట్ల నరసింహా, పిల్లి శేఖర్, వగ్గు కిషోర్, సుధీర్, రవి యాదవ్, నంద కిషోర్, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నందిగామ శ్రీనివాస్, భిక్షపతి తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం మతసామరస్యానికి మరియు సోదరభావానికి ప్రతీకగా నిలిచింది. ప్రజల మధ్య ఐక్యత సామరస్యాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమైనవని భావిస్తున్నారు.

# ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న

**సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రవన్న వర్ధంతి సభలో వక్తలు.**

**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు**









దేశంలో ప్రజల్ని మను వు,మార్కెట్ అనే కవల పిల్లలు కలిసి దోపిడికి గురి చేస్తున్నాయని, ఈ దోపిడి,పీడనల కు వ్యతిరేకంగా అశేష ప్రజానీకం పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు పూనుకోవాలని విద్యా పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా నాయకులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రవన్న తొమ్మిదవ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలను సంక్షేమ పథకాలకు అలవర్చి దేశ సంపదను లూటీ చేసేందుకు కార్పొరేట్ శక్తులకు పాలకులు సేవ చేస్తున్నారని. పేదలను మరింత హీనంగా మారుస్తూ సోమరిపోతులుగా చూస్తున్నారని ఆయన అన్నారు. నిజ వేతనాలు తగ్గిపోయి ధరలు మండుతూన అనేక కోట్లాదిమంది కుటుంబాలు పేదరికంలో మారిపోతుంటే మరోపక్క కార్పొరేట్ వర్గాల శత కోటీశ్వర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రజలకు కనీసం సౌకర్యాల కల్పన కూడా చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం విద్యుత్తు, సాగునీరు, తాగునీరు సేవా రంగము సంక్షేమ పథకాలు ఇవన్నీ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని ఆయన అన్నారు. అనంతరం ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నియంత్రిస్తుందన్నారు. దేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి చెందుతున్న ఈ క్రమంలో పెట్టుబడి మనువాదానికి జతకుదిరి మనవాద పాసిజం దేశంలో దూకుడుగా దూసుకొస్తుందన్నారు. మతం పేరిట అగ్ని రాజెస్తుందన్నారు. మతోన్మాదం జడలు విప్పి దేశ ప్రజలను కాల్చుకు తింటుందని దీనిని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. మనువాద చాందస భావాలకు వ్యతిరేకంగా సమిష్టి సమైక్య జీవనం కోసం రైతు కూలీలు ఉద్యమించాలని ఆయన కోరారు. సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ నాయకుడు కేజీ రామచందర్ మాట్లాడుతూ రవన్న అతివాద, అవకాశవాదలకు వ్యతిరేకంగా అంతర్గత పోరటం జరిపి సరైన ప్రజాపంథా కోసం విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఆంతరంగిక పోరాటాన్ని నడిపారని అన్నారు. రవన్న దృఢంగా ఈ పోరాటంలో నిలబడటం వల్లనే ప్రజా పందా మార్గం నిలబడిందని రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని రవన్న కాపాడుకొని నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపు తెచ్చారని అన్నారు. నిర్మాణ దక్షిత గల అంకితభావం నమ్మిన రాజకీయ విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకాడని ఆయన అన్నారు. మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించేవారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రజాపందా కృషి చేస్తుందని అన్నారు. మనువాదం మతోన్మాద పాసిస్తూ అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కష్టజీవులు ప్రజలు సమైక్యవయంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించటమే కామ్రేడ్ రవి అన్నకు వారి ఆశ సాధనకు సరైన నిజమైన దారిలో మనువాద పాసింజర్ని ఓడించడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కెచ్చల రంగయ్య,గుర్రం అచ్చయ్య లు అధ్యక్షత వహించగా నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమా గోకినపల్లి వెంకటేశ్వర్లు చంద్ర అరుణ నాయకులు ముద్ద బిక్షం రవన్న ట్రస్ట్ కార్యదర్శి పుసులూరి నరేందర్ ప్రసంగించారు.సభ ప్రారంభానికి ముందు వందలాదిమంది పార్టీ కార్యకర్తలు పెవిలియన్ గ్రౌండ్ నుండి వైరా రోడ్ మీదు గా ఇల్లందు క్రాస్ రోడ్ నుండి ఎన్ ఎస్ టి రోడ్డు మీదుగా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అమరవీరుల స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి రవన్న ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. కళాకారుల ఆటపాట సబికులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న హన్మేశ్ ఎస్ ఎల్ పద్మ, ఆవుల వెంకటేశ్వర్లు సివైపుల్లయ్య జి రామయ్య మనోహర్ రాజు కల్పన ఆవుల అశోక్బ%శీ%దెల వెంకన్న కే అర్జున్ రావు, మలిదు నాగేశ్వరరావు ఝాన్సీ శిరోమణి మంగతాయి కమ్మ కోమటి నాగేశ్వరరావు కొల్లేటి నాగేశ్వరరావు,ఆర్ శివలింగం లాల్మియా కే శ్రీను ఆజాద్ గంట శ్రీను లలిత శోభ వెంకటేష్ రాకేష్ కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ కోసం ఒచ్చిన ప్రేమికుడిపై హత్యాయత్నం

పోలీసులు ఏం చేస్తున్నారు గొంతుకోసిన దుండగుణ్ణి కఠినంగా శిక్షించాలి
బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్
ప్రజా గొంతుక /షాద్ నగర్

షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రేమికుడిపై అమ్మాయి వాళ్ల మామయ్య గొంతు కోయడం సిగ్గుచేటు అని బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనపై స్పందిస్తూ, ఆయన పేర్కొన్నారు:"ప్రజలకు న్యాయం జరిగే స్థలమైన పోలీస్ స్టేషన్‌లోనే నేరాలు జరుగుతున్నాయి అంటే, అది భద్రతా వ్యవస్థలో ఉన్న లోపాలను వెల్లడిస్తోంది. న్యాయాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఎంతటి పరిస్థితుల్లోనూ సమర్థనీయమికాదు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకొని, బాధితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.దాడికి పాల్పడిన నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.పోలీస్ స్టేషన్ భద్రతా ప్రమాణాలను సమీక్షించి, మరింత కట్టుదిట్టమైన నియంత్రణ విధించాలి.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలి."సమాజంలో శాంతి నెలకొనేలా, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరగేలా ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించాలి" అని పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు.



# దశదిన కర్మలకు పద్మశాలి కమిటీ యువత వితర సాయం

. ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలం ఉప్పాక గ్రామంలోని కుంజా పుల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న పద్మశాలి యువజన సంఘం తరపున 25 కేజీల బియ్యం 2500 నగదు ఇవ్వడం జరిగింది. అనంతరం పద్మశాలి యువత పుల్లయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో పద్మశాలి కమిటీ యువత పాల్గొన్నారు..

## శివకుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు
# తెలియజేసిన కార్తీక్ రెడ్డి

పార్టీ సోషల్ మీడియా శివకుమార్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పబ్బతి.శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మన యువకిషోరం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల.కార్తీక్ రెడ్డి అన్న శివకుమార్ కి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## కూతుర్లు కొడుకై తల్లికి తలకొరివి పట్టిన సంఘటన పినపాక మండలం ఏల్చిరెడ్డిపల్లి పంచాయతీ లో చోటుచేసుకుంది.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం.ఏల్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నుతి అనసుర్య (70)కు గత నాలుగు సంవత్సరాలుగా అప్పులు చేసి చికిత్స చేయించుకుంటున్నది. ఆదివారం చికిత్స తీసుకుంటున్న క్రమంలో పరిస్థితి విషమించి మృతిచెందింది. కొడుకులు లేకపోవడంతో కూతుర్లు నాగమణి, రమణ తలకొరివి పెట్టారు..

# ఆర్థిక లాభమే కాకుండా ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయాలి

ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఘనంగా వినూత్న న్యూరో, గ్యాస్ట్రో ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి9) సూర్యాపేట:



ఆర్థిక లాభమే కాకుండా ఆసుపత్రికి వచ్చే ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా వైద్యులు సేవలు అందించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వినూత్న న్యూరో, గ్యాస్ట్రో ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. హైదరాబాద్ విజయవాడ మహానగరాలకు మధ్యలో ఉన్న సూర్యాపేట జిల్లా ప్రజలకు అత్యుత్తమమైన సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వినూత్న ఆసుపత్రి అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిందన్నారు. న్యూరో గ్యాస్ట్రో విభాగాల్లో సేవలు అందిస్తున్న డాక్టర్ రిజ్విన్ ఉదయలు బెంగళూరులోని ఉన్నతమైన యూనివర్సిటీలో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నారని చెప్పారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న న్యూరో గ్యాస్ట్రో వైద్యాన్ని పేద మధ్యతరగతి ప్రజలకు విరుద్ధ ఆసుపత్రి రోగులపై ఆర్థిక భారం పడకుండా సేవలందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి అన్ని విభాగాల్లో సేవలందించేలా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా వినూత్న అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం మల్లారెడ్డి, కమలాకర్, వేణుమాధవ్, రాజు, వైద్యులు రిజ్విన్, ఉదయ్, ప్రవల్లిక, అమూల్య, మేనేజ్ మేట్ నగేష్, మధుకర్, మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల వాటర్ ప్లాంట్

ప్రజా గొంతుకు ఎలిగేడు




మినరల్ ప్యూరిఫైడ్, ఫ్రెష్ ఇవి డ్రింకింగ్ వాటర్ కు ప్లాంట్ల నిర్వాహకులు పెట్టిన పేర్లు చదవడానికి వినడానికి బాగానే ఉన్న రుచి నాణ్యత తో తేడా కనిపిస్తుంది. ఎక్కడ చూసిన తుప్పు పట్టిన యంత్రాలు ఏళ్ల తరబడి ఉపయోగిస్తున్న వాటర్ క్యాన్లు పాకురితో కూడిన నీటి నిల్వ ట్యాంకులు పరిసరాల్లో తాండవిస్తున్న అపరిశుభ్రత నిబంధనలేవి పాటించకుండా మండలంలోని మినరల్ వాటర్ ట్యాంకులు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. నీటి శుద్ధి పేరిట దోపిడీ చేస్తున్నాయి అధికారుల నిఘా కరవడంతో వారి ఆగడాలకు అంటే లేకుండా పోతుంది అధికారులు ఇక్కడ ప్రకారం కొన్ని ఉంటే అనధికారంగా ఎన్నో ఉన్నాయి కొన్ని వాటికి బిఎస్ఐ గుర్తింపు లేదు?బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ అనుమతులు లేకుండా మండలంలో వ్యాపారులు అనేక కంపెనీల పేర్లతో అక్రమంగా నీటిని వ్యాపారం చేస్తున్నారు. కేవలం ట్రేడ్ లైసెన్స్ చూపిస్తూ ప్రజలను అయో మయానికి గురి చేస్తున్నారు.నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్లో ఎయిర్ కండిషన్ లతోపాటు కెమికల్ ల్యాబ్ మైక్రో బయాలజీ ల్యాబ్ వాటర్ ఫిల్లింగ్ గది, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ బి ఎస్ ఐ ఉండాలి ప్లాంట్ పూర్తిగా స్టేయిన్ లెసు స్టీల్ తో ఉండాలి. అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేసి నీటి నమూనాలు పరీక్షలు చేయాలి సంతృప్తికంగా ఉంటేనే లైసెన్సులు జారీ చేయాలి. అంతకుముందు అనుమతులు ఇచ్చి ఉంటే రెన్యువల్ చేయాలి. ప్లాంట్లు నిర్వాహలకు తోపాటు బాటిళ్లకు ప్యాకెట్లకు ప్రత్యేక అనుమతి ఉంటుంది కానీ అధికారులు పట్టించుకోవడం లేదు నిబంధన ఏమి అమలు కావడం లేదని విమర్శలు ఉన్నాయి.

# అడవులను ఖనిజ సంపదను కాపాడాలి

ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ నారాయణ రావు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




అడవులను ఖనిజ సంపదను కాపాడాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ నారాయణ రావు అన్నారు. ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో ఆదివాసుల హక్కుల పోరాటాల సంఘీభావ సదస్సు న్యాయవాది తల్లమల్ల హసేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ నారాయణ రావు, సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, సిపిఐ ఎం న్యూ డెమోక్రసీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పాల్గొని అడవులను అడవులలో జీవించే ఆదివాసులనుహననం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని కోరినారు .గత రెండున్నర శతాబ్దాలుగా ఆనాటి కాంగ్రెస్ పార్టీ నేటి బిజెపి పార్టీ ఆదివాసుల కనీస హక్కులను జీవించే హక్కును కాలరాస్తూ కార్పొరేటు హిందుత్వ పాసింజర్ తో పరిపాలిస్తున్నట్టు అడవులలోని ఖనిజ సంపదను దేశీయ విదేశీయ కార్పొరేట్లకు దోచిపెట్టడాన్ని సల్వాన్జుడు ఆపరేషన్ గ్రీన్ హంట్ మొదటి దశ రెండవ దశ 2005 నుండి 2011 వరకు ఆపరేషన్ సమాధానం ఆపరేషన్ ప్రహార్ నుండి 2017 వరకు అటు తర్వాత ఆపరేషన్ కగార్ ప్రారంభించి మతం పేరిట నక్సలైట్ల పేరిట ఆదివాసులను ఎన్కౌంటర్ ద్వారా హత్య చేస్తూ ఉన్నారని అన్నారు. భారతదేశంలో 2026 మార్చి వరకు కమ్యూనిస్టు పార్టీలను లేకుండా స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రకటించటం విచారకరమని అన్నారు. బుద్ధి జీవులుగా మనమంతా ఐక్యంగా రాజ్యయుద్ధాన్ని ఓడించాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ జిల్లా కన్వీనర్స్ భద్రయ్య, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి నార బోయిన వెంకట్, యాదవ్ సిపిఐ ఎంఎల్ మాస్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగయ్య, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొచ్చర్ల వేణు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జి, వెంకటయ్య, బంజారా నాయకులు న్యాయవాదులు వీరేష్ నాయక్, రాజారామ్, హనుమాన్, మట్టిపల్లి లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రుద్రాక్షి, దుర్గయ్య, యోగానంద చారి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, బట్టు రామచంద్రయ్య, అనంతరెడ్డి, పంగ రవి, రామయ్య, మందడి, వెంకటరెడ్డి, నల్లెడ మాధవరెడ్డి, కరీం, చామకూరి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు మండలం ముప్పిడి తోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఐలయ్య తండ్రి మరణించినందున పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి , మాజీ మండల అధ్యక్షుడు మోహన్ రావు విజయ్ , బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# బాండ్లగూడ కార్పొరేషన్ పద్మశ్రీ హిల్స్ కాలనీ వాసులు మంచినీటికి కటకట

మంచినీటికి సమస్య పరిష్కారానికి ర్యాలీ వారం రోజుల్లో మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం
రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ప్రజా గొంతుక /రాజేంద్ర నగర్




రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని బాండ్లగూడ కార్పొరేషన్ పద్మశ్రీ హిల్స్ కాలనీ వాసులు మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ సమస్యను రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి తెలిసిన వెంటనే, వారు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.కాలనీ వాసులతో మాట్లాడిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వారి మంచినీటి సమస్య వారంరోజుల్లో పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఈ ప్రకటనతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, కార్పొరేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం కాలనీ వాసులు కొనసాగుతున్న ర్యాలీలు డిమాండ్లు సామాజిక అవగాహనను పెంచడంలో సహాయపడుతున్నాయి.

# నేతాజీ మెమోరియల్ స్కూల్ 1990-91
## సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా: మార్చి:09




నేతాజీ మెమోరియల్ స్కూల్ 1990-91 సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంనేతాజీ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీపతి శ్రీనివాస్ వరలక్ష్మి, రఘునాథం , చంద్రశేఖర్, రామచంద్ర రావు, శంకర్ సార్, జగదీశ్వర్ మరియు 1990-91 సంవత్సరపు విద్యార్థిని విద్యార్థులు విద్యాసాగర్, నామాల రవి, వినయ్ శ్రీనివాస్, కుమార్, పరశురాం, రవి, వినయ్, నాగేంద్రప్రసాద్, అదృష్టరావు, చంద్రశేఖర్, మంజుల, అరుణ, శ్రీదేవి, చంద్రకళ, సునీత, మల్లేశ్వరి, శ్రీదేవి, లక్ష్మి, నాగలక్ష్మి,నీరజ, గౌరీ శంకర్, నాగరాజు, నాగేందర్, పాల్గొన్నారు.

# కష్టపడి సాగు చేసిన పంట కండ్ల ముందే పశువుల మేతకు

పనిచేయని బోరుమోటర్లు ఎండిపోతున్న వరి పొలాలుపెంబర్తి పెద్ద చెరువును గోదావరి జలాలతో నింపాలని రైతుల వేడుకోలు
చెత్త,పొదలతో నిరుపయోగంగా కాల్వలు కాల్వ మరమ్మత్తులు చేసి చెరువు నింపాలంటున్న అన్నదాతలు

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:





పంటలు ఎండిపోతున్నా...పట్టించుకునే వారే కరువయ్యారు అని రైతులు దిగులు చెందుతున్నారు.మండలంలోని పెంబర్తి గ్రామంలో పెద్ద చెరువు ఆధారితంగా సుమారు 500 ఎకరాల వరకు వరి పంటను సాగు చేసిన అన్నదాతకు కన్నీళ్లు తప్ప మరేం మిగలడం లేదు.కష్టపడి సాగు చేసిన పంట ఎండిపోయి కండ్ల ముందే పశువుల మేత గా ఉపయోగించడం తప్ప మరేం చేయలేక దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ ఏ రాజకీయ నాయకులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బోర్లు ఉన్నా చుక్క నీరు రాని స్థితికి భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతులు తీవ్ర నైరాశ్యంలోకి వెళ్తున్నారు.లక్షలు లక్షలు పెట్టుబడులు పెట్టి ఇప్పుడు పంటలు ఎండిపోవడంతో అన్నదాతలు దిగాలు చెందుతున్నారు.గ్రామానికి చెందిన బంద్రు మల్లయ్య కు చెందిన 4 ఎకరాల వరకు పంట ఎండిపోయింది.ఇంకా చాలా మంది రైతుల పంట పొలాలు ఎండిపోతున్న దారుణ పరిస్థితుల్లో పెంబర్తి పెద్ద చెరువును గోదావరి జలాలతో నింపాలని స్థానిక రైతులు కోరుతున్నారు.చీటకోడూర్ రిజర్వాయర్ నుండి పెద్ద చెరువుకు వచ్చే కెనాల్ అసంపూర్తి నిర్మాణం లో ఉండటంతో పాటు,చెత్త పొదలతో నిరుపయోగంగా కాలువలు ఉన్నాయి.కాలువ నిర్మాణం పూర్తి చేసి చెరువుకు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులు స్పందించి పెంబర్తి పెద్ద చెరువును గోదావరి జలాలతో నింపి తమ పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి: వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 09 (ప్రజాగొంతుక):



ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో మెగా మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు.ఈ మేరకు ఉచిత కంటి పరీక్షలు,వైద్యం,మందుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవచేయడంలో,సమాజ సేవలో శ్రీ కృష్ణా యూత్ ఎల్లపుడు ముందడుగు వేస్తుందని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు..శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు అనంతరం శ్రీ కృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ ను,వైద్యులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు.కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని,అలాంటి వారికి వెన్నుదన్నుగా శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు.అంతే కాకుండా ప్రతి ఒక్కరూ మద్యపానానికి దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే స్పందిస్తామని హామీనిచ్చారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అవసరం ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అందించాలని అందుకు మా వంతు సహకారం ఉంటుందని కేర్ హాస్పిటల్స్ డాక్టర్లను కలిసి వివరించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ గౌడ్,యాదగిరి,శశాంక్ రావు,వెంకటేష్ గౌడ్,నర్సింగ్ రావు,మూర్తుజా,గోపాల్,సంగమేష్, నర్సింహా, దేవేందర్, కిరణ్,శివ,లడ్డు,సాయినాథ్,నవీన్,దిలీప్,చిన్న,సాయి,గిరి,రాకేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# గల్లీలో కాదు ఢిల్లీలో తేల్చుకుందాం.. కాంగ్రెస్ పై డా.శ్రీనివాస్ సోలంకి ఫైర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



కేంద్రం నుంచి సాధించాల్సిన నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశం పై బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా శ్రీనివాస్ సోలంకి హాట్ కామెంట్స్ చేశారు.గల్లీలో కాదు ఢిల్లీలోనే ఈ విషయంపై తేల్చుదాం రావాలని అధికారపక్షానికి చాలెంజ్ చేశారు. షార్ట్ టైమ్ లో సమాచారం ఇచ్చి ఆల్ పార్టీ మీటింగ్ కు రమ్మంటే ఎలా అని ప్రశ్నించారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ 3 వరకు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి. మీ పంచాయితీ అంతా ఢిల్లీతోనే కదా.. కేంద్ర కేబినెట్ మంత్రి కిషన్ రెడ్డి నివాసంలో అన్ని పార్టీల మీటింగ్ పెడదాం. అక్కడే ఎంపీలందరం కలిసి కేంద్ర మంత్రుల వద్దకు వెళ్దామన్నారు. తాజాగా ఆయన ఒక ప్రకటనలో ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ కంటే ఎక్కువ చిత్తశుద్ధి ఇంకెవరికి ఉందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగినా అడకపోయినా ఈ రాష్ట్రం కోసం పని చేసేది బీజేపీనే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ దృష్టి ఎగ్గొట్టిన హామీల అమలుపై ఉండాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తాను చేయాల్సిన పని చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం చర్లపల్లిలో రూ.500 కోట్లతో రైల్వే టెర్మినల్ కడితే అక్కడ రూ. 5 కోట్లు పెట్టి రోడ్డు వేయడానికి సిఎం రేవంత్ రెడ్డికి చేతకావడం లేదన్నారు.కేసీఆర్, కేటీఆర్ అరెస్టుకు ఎందుకు భయం?బీఆర్ఎస్ తో బీజేపీకి ఒప్పందం ఉందని గాలి మాటలు మాట్లాడటం కాదని అన్ని వ్యవస్థలు మీ చేతుల్లోనే ఉన్నాయి కదా వాటిని నిరూపించాలని సీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తో బీజేపీకి ఒప్పందం ఉండే కవిత జైలుకు ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకే బీఆర్ఎస్ తో తో ఒప్పందం ఉందని అందుకే కేసీఆర్, కేటీఆర్ ను అరెస్టు చేయడం లేదన్నారు. వీరిని అరెస్టు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. 14 నెలల మీ పాలనలో కాళేశ్వరం అవినీతిలో 14 పైసలు కూడా కేసీఆర్ నుంచి కక్కించారా...? అని నిలదీశారు. ఫార్ములా- ఈ కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ (%ఖు=%) ను ఎందుకు అరెస్టు చేయడం లేదు. కేటీఆర్ ను అరెస్టు చేస్తే మీ ప్రభుత్వం కూలుతుందని భయపడుతున్నారా...? అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరు మాత్రమే దేశం దాటిపోయారు. మిగతా వాళ్లంతా ఇక్కడే ఉన్నారు. గత ప్రభుత్వపెద్దలు చేప్పడం వల్లే ఫోన్ ట్యాపింగ్ చేశామని అరెస్టు అయిన పోలీసులు చెబుతుంటే గత ప్రభుత్వ పెద్ద అయిన కేసీఆర్ ఎక్కడ ఉంటున్నారో మీకు తెలియడం లేదా..? అని మండిపడ్డారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి.. జాబితా విడుదల చేసిన కాంగ్రెస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది.మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి భారాసకు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశమున్నా, సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది. సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు.ఆదివారం రాత్రి లోపు సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.




# ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 09 (ప్రజాగొంతుక):

మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ కాలనీ లో జరిగిన మాతృశ్రీనగర్ కాలనీలో ఆదివారం క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-8 ను టాస్ వేసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. అనంతరం ఆయన క్రికెట్ ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు
## చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త

### తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు మంగళపల్లి కృష్ణమూర్తి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు మంగళపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 17 వ అఖిలభారత పద్మశాలి మహాసభ 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి హైదరాబాద్ బచ్చన్నపేట నుండి పద్మశాలి కుల బాంధవులు సుమారు 200 మంది దిగ్విజయంగా బయలుదేరి వెళ్ళినారు . అక్కడ జరిగిన కార్యక్రమంలో రాష్ట్రంలోని చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.లక్ష లోపు ఉన్న చేనేత రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.33 కోట్లు మంజూరు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రూ.లక్ష లోపు రుణం ఉన్న 5,691 మందికి లబ్ధి చేకూరనుంది. 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఉన్నవారి రుణాలను మాఫీ చేయనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బేతి విమల కృష్ణమూర్తి మచ్చ నరేందర్ గుర్రపు బాలరాజు వలాల శ్రీనివాస్ గణపురం నాగేష్ బొమ్మ నరసింహులు వేముల రాములు కుడికాల లక్ష్మణ్ గణపురం వెంకటేష్ శ్రీరామ్ శ్రీహరి వేముల నరేష్ గుండ కేశవులు మల్లిపెద్ది సిద్ధి లింగం మావిడాల పాండు తడకపల్లి వేటోబ మరియు పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

## బచ్చన్నపేట చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ధర్నా



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ, సర్పంచ్ల పోరం మండలం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చౌరస్తాలో చెరువులు, కుంటలు నింపాలని, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా దేవాదుల నీళ్లతో చెరువులు కుంటలు నింపకపోతే ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక్క ఎకరం పొలం కూడా ఎండిన చరిత్ర లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల లోపే నీటి కరువు ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ ఏండి ఫిరోజ్, కొండి వెంకటరెడ్డి, దూడల కనకయ్య గౌడ్,సిద్ధిరామీరెడ్డి, అజీమ్, పర్వతం మధు ప్రసాద్ ,కోనేటి స్వామి, మూసిని రాజు, రాజ నరసయ్య, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఇంటిదగ్గర ధర్నా చేయండి..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇజ్జగిరి రాములు.



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ ఈరోజు బిఆర్ఎస్ నాయకులు బచ్చన్నపేట చౌరస్తా వద్ద నీళ్ల కోసం చేసిన ధర్నాను ఖండిస్తూ ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు.. కొందరు బిఆర్ఎస్ నాయకులు స్టేషన్ఘన్పూర్, ఆలేరుకు నీళ్లు తరలి వెళ్తున్న జనగామ నియోజకవర్గనికి నీటి చుక్క రావడం లేదని దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అని మాట్లాడిన వాక్యాలను ఖండిస్తున్నాను అని. ఎందుకంటే జనగామ నియోజకవర్గనికి నీళ్లు తీసుకురాలేక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పూర్తిగా వైపల్యం చెందాడని, జనగామ నియోజకవర్గ రైతులను గాలికి వదిలేసి, ప్రొద్దున లేస్తే కేసీఆర్ ఫామ్ హౌస్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం చుట్టూ తిరగడం తప్ప జనగామ ప్రజలను పట్టించుకునే ఉద్దేశంలో లేదని అన్నారు. ఎమ్మెల్యే కు నియోజకవర్గంలో ఎప్పుడు ప్రోటోకాల్ లొల్లి తప్ప ప్రజల సమస్యను పట్టించుకునే ఉద్దేశం లేదన్నారు.ఏ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆ నియోజకవర్గంలో ఉన్న చెరువులు కుంటలు నింపాలని సంబంధిత మంత్రులతో మాట్లాడుకొని డ్యాములు చెరువులు ,కుంటలు నీటితో నింపుతుంటే పల్ల రాజేశ్వర్ రెడ్డి మాత్రం కెసిఆర్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తన నియోజకవర్గనికి నీళ్లు తెస్తుంటే జనగామ ప్రజలకు నీళ్లు తేలేకపోయినా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే పదవి రాజీనామా చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల మీద ,ప్రజల మీద ఎప్పుడు కక్ష పూరితరాజకీయం ఉండదని అన్నారు. ఆనాడు రైతును రాజును చేసింది, ఈ డ్యాములు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అనేది గుర్తించుకోవాలన్నారు.కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఓడిన ప్రజల నాయకుడని ,ప్రజల మధ్యన ఉండే ఏకైక నాయకుడు అన్నారు. ఇప్పటి కే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో మాట్లాడి రెండు మూడు రోజులలో జనగామ నియోజకవర్గానికి నీళ్లు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు వెంటనే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్లి ధర్నా చేయండి అని హెచ్చరించారు.. ఈ సందర్భంగా చల్లా రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ..








ప్రజా గొంతుక డెస్క్ 22 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, భారత క్రికెట్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి రోహిత్ శర్మ నేతృత్వంలోని టీం ఇండియా టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది.భారత జట్టు చరిత్ర సృష్టించింది. 12 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ భారత క్రికెట్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో టీం ఇండియా ప్రపంచంలో మూడు ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్లను గెలుచుకున్న తొలి జట్టుగా కూడా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో రోహిత్ శర్మ నాయకత్వం లోని భారత జట్టు న్యూజిలాండ్ చిత్తు చేస్తూ 4 వికెట్ల తేడాతో ఓడించి ట్రోఫీని ఎగురవేసింది.ఈ ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో, న్యూజిలాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసి 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, రోహిత్ శర్మ కెప్టెన్సీ ఇన్నింగ్స్, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ మంచి బ్యాటింగ్ కారణంగా, భారత్ ఒక ఓవర్ మిగిలి ఉండగానే 254 పరుగులు చేసి మ్యాచ్ గెలిచింది.రోహిత్ కెప్టెన్సీలో, భారత జట్టు 10 నెలల్లో రెండవ %×జజ% టైటిల్‌ను గెలుచుకుంది. జూన్ 2024లో, బార్బడోస్‌లో జరిగిన %ు%20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని గెలుచుకోవడం ద్వారా భారతదేశం చరిత్ర సృష్టించింది. ఈ టోర్నమెంట్‌లో ప్రత్యేకత ఏమిటంటే భారత జట్టును ఎవరూ ఓడించలేదు. ఈ ఐసీసీ ఈవెంట్‌లో భారత్ అజేయంగా నిలిచి ట్రోఫిని గెలిచింది. 2002లో సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో, 2013లో మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో ఛాంపియన్లుగా నిలిచిన తర్వాత, ఇప్పుడు రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ ఐసీసీ ట్రోఫీని అందుకుంది.ఫోర్ కొట్టి మ్యాచ్ గెలిపించిన జడేజాఈ మ్యాచ్ లో విన్నింగ్ పరుగులను భారత స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా కొట్టాడు. అద్భుతమైన 4 కొట్టి మ్యాచ్ ను మరో ఓవర్ మిగిలి వుండగానే గెలిపించారు. అలాగే, కెఎల్ రాహుల్‌తో అజేయ భాగస్వామ్యాన్ని పంచుకుని భారత్‌ను విజయపు అంచుకు తీసుకెళ్లాడు. కెఎల్ రాహుల్ 34 పరుగులతో అజేయంగా నిలవగా, జడేజా 6 బంతుల్లో 9 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంతకుముందు, శ్రేయాస్ అయ్యర్ (48 పరుగులు), అక్షర్ పటేల్ (29 పరుగులు) మధ్య నాల్గవ వికెట్ భాగస్వామ్యం భారత విజయానికి పునాది వేసింది.లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ భారత్‌కు బలమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 105 పరుగులు జోడించారు. అయితే, శుభ్‌మన్ గిల్ (31 పరుగులు) అవుట్ అయిన తర్వాత భారత ఇన్నింగ్స్ తడబడింది. రెండు బంతుల్లో 1 పరుగు చేసి విరాట్ కోహ్లీ ఔటయ్యాడు. దీని తర్వాత కొద్దిసేపటికి రోహిత్ శర్మ కూడా అవుట్ అయ్యాడు.రోహిత్ 76 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు, అందులో హిట్ మ్యాన్ 7 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టాడు. వీరు అవుట్ అయిన తర్వాత ఒకానొక సమయంలో ఈ మ్యాచ్‌లో భారత్ వెనుకబడినట్లు అనిపించింది, కానీ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ రాణించడంతో భారత్ విజయం సాధించిందిన్యూజిలాండ్ పోరాటం ఫలించలేదుస్లో పిచ్‌పై భారత స్పిన్నర్లు మరోసారి అద్భుతంగా రాణించారు. డారిల్ మిచెల్ (101 బంతుల్లో 63), మైఖేల్ బ్రేస్‌వెల్ (40 బంతుల్లో 53 నాటౌట్) అర్ధ సెంచరీలతో రాణించడంతో, న్యూజిలాండ్ జట్టు 250 పరుగుల మార్కును దాటింది. నిర్ణీత 50 ఓవర్లలో 251 పరుగుల పోరాట స్కోరును నమోదు చేసింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ మంచి ఆరంభాన్ని ఇచ్చింది, కానీ భారత స్పిన్నర్ల చేతిలో 38 ఓవర్లలోనే మొదటి ఐదు వికెట్లు కోల్పోయింది. కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి చెరో రెండు వికెట్లు పడగొట్టగా, రవీంద్ర జడేజా ఒక వికెట్ పడగొట్టాడు.25 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్ పై ప్రతీకారం తీర్చుకున్న భారత్ఈ ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించడం ద్వారా, భారతదేశం 25 ఏళ్ల తర్వాత సరైన తీరులో న్యూజిలాండ్ పై ప్రతీకారం తీర్చుకుంది. ఎందుకంటే 2000 సంవత్సరంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ ఫైనల్లో ఐసీసీ ట్రోఫీని గెలుచుకోవాలనే భారత కలను న్యూజిలాండ్ చెదరగొట్టింది. ఇప్పుడు టైటిల్ విజయంతో భారత జట్టు న్యూజిలాండ్ ను దెబ్బకొట్టింది.